0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 231 విశాఖపట్నం, 28 జూన్ 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్య, వైద్య రంగాలకు ఈ ప్రభుత్వం ఎంతగానో ప్రాధాన్యతనిస్తుందని, అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రులను ముఖ్యమంత్రి గ్రామస్థాయి నుంచి టీచింగ్, ఆస్పత్రి వరకు అన్ని స్థాయిల్లో అద్భుతంగా తీర్చిదిద్దారని జిల్లా ఇన్‌చార్జి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖా మంత్రి విడదల రజని పేర్కొన్నారు. మంగళవారం మంత్రి విడదల రజని విశాఖలో పర్యటించారు. గాజువాక మండలం, 87 వ వార్డు, కణితి అర్.హెచ్ కాలనీలో రూ. 1.75 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజని మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు ఈ ప్రభుత్వం ఎంతగానో ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. ఈ ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు విధుల్లో ఉంటారని, ఆశావర్కర్లు, ఏఎన్ ఎంలు, అటెండర్లు కాకుండానే మొత్తం 14 మంది వైద్య సిబ్బంది ఇక్కడ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా

(మిగతా 2లో)

నష్టపరిహారం ఇవ్వకుండానే కూల్చివేతలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖ నగరపాలక (జీవీఎంసీ) కమిషనర్ రెచ్చిపోతున్నారు. లేని హక్కుల్ని దొంగ సిబ్బందిని పంపించి యజమాని లేని సమయంలో దుకాణాలు, హోర్డింగ్‌లు తొలగించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటలలోపు జగదాంబ సెంటర్ మెయిన్ రోడ్డులో దమనకాండ సృష్టించారు. భూ సమీకరణ చట్టం కింద నష్ట పరిహారం చెల్లించకుండానే దుకాణ దారుల్ని హడలెత్తిస్తున్నారు. రోడ్డు విస్తరణ కోసం తాము సహకరిస్తామని చెబుతున్నా వినిపించుకోవడం లేదు. న్యాయబద్ధంగా తమకు 2013 చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని మాత్రమే దుకాణదారులు అడుగుతున్నారు. కానీ జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ న్యాయం గూర్చి ఏ మాత్రం ఆలోచించడం లేదు. దుందుడుకుగా భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఏళ్ల తరబడి వ్యాపారాలు చేసుకుంటున్న వారితో పాటు, భారీ పెట్టుబడులు పెట్టి వ్యాపారాల్లేక అతలాకుతలం అయిపోయిన వారితోనూ జీవీఎంసీ సిబ్బంది చెలగాట మాడుతున్నారు. సచివాలయ సిబ్బందిని పంపించి చిన్న చిన్న పెచ్చులూడిన భవనాల్ని శిథిలావస్థ భవనాల జాబితాలో చేర్పించేసి తక్షణమే కూల్చివేయాలంటూ ఆదేశాలివ్వడంపై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో రకరకాలుగా జీవీఎంసీ అధికారుల శైలి విచిత్రంగా ఉంది. ఎక్కడైనా రోడ్డు విస్తరణ పనులు చేపట్టేటప్పుడు శిథిలావస్థకు చేరిన భవనాలు కూల్చేటప్పుడు, హోర్డింగ్‌లు తీయించేటప్పుడు ఒకటే నిబంధన ఉండాలి. కానీ 'మధురవాడలో ఇటీవల అధికార పార్టీ నేతల విషయంలో జీవీఎంసీ మంజూరు చేసిన పరిహారం జగదాంబ సెంటర్‌కు వచ్చే సరికి అంకెలు మారిపోతున్నాయి. ఇటీవల నర్సీపట్నంలో కూడా రోడ్డు విస్తరణ సమయంలో అధికారులు అక్కడ భారీగా పరిహారం అందజేశారు. వారికో రూలు, మాకో రూలు అంటూ విశాఖ వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. కోర్టును ఆశ్రయిస్తామంటున్నారు. టీడీఆర్ చర్చలు అంటూ తమను మభ్యపెడుతున్నారని వ్యాపారులు వాపోతున్నారు. తాము రోడ్డుపై విస్తరణకు అడ్డుతగలడం లేదని, ప్రభుత్వం అందజేసే పరిహారం విషయంలోనే ఆలోచించాలని కోరుతున్నామని చెబుతున్నారు. తెల్లారే దౌర్జన్యంగా బోర్డుల తొలగించటాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు.

పట్టించుకోని నేతలు

రోడ్డు విస్తరణ పేరిట నిబంధనలు ఉల్లంఘిస్తున్నా జీవీఎంసీ పట్ల స్థానిక నేతలు కూడా నోరు విప్పకపోవడంపై వ్యాపారులు మండిపడుతున్నారు.

బుల్లోజర్తతో యజమాని లేని

(మిగతా 2లో)

శ్రీరామ అవతారంలో జగన్నాథుడు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగన్నాథ స్వామి మంగళవారం శ్రీ రామ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. జగన్నాథ రథ యాత్ర ఉత్సవాలలో భాగంగా టర్పర్ సత్రం ఆవరణలో రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ సందర్భంగా స్వామికి నాదస్వరం, నిత్యపూజ, లలితసహస్ర నామార్చన, మేలుకొలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి కనిపించారు. ఫెస్టివల్ ఆఫీసర్ శిరీష పర్యవేక్షణలో జగన్నాథ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.రాజ గోపాల రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ప్రధాన అర్చకుడు జగన్నాథాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరుగుతున్నాయి. రామతీర్థం ఈ ఓ కిశోర్ కుమార్ ఆస్థానాచార్యులు నరసింహాచార్యులు, స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

పవన్ కల్యాణ్‌కు అనారోగ్యం

ఆందోళనలో అభిమానులు

భీమవరం, (విశాఖ సమాచారమ్): జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. వారాహి విజయ యాత్రలో భాగంగా అవిశ్రాంతంగా పర్యటనలు చేస్తుండడం, దీనికి తోడు ఉపవాస దీక్ష పాటిస్తుండ డంతో పవన్ ఇబ్బంది పడుతున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన పశ్చిమ గోదావరి జిల్లా పెద అమిరం లోని ఓ ఫంక్షన్ హాల్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ కారణంగా జూన్ 27న ఉదయం 11 గంటలకు భీమవరం నియోజక వర్గ నేతలో నిర్వహించాల్సిన సమావేశాన్ని వాయిదా వేశారు. మరోవైపు పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారని తెలియగానే ఆయన అభిమానులు అందోళనకు గురయ్యారు. అయితే స్వల్ప ఇబ్బంది మాత్రమే ఉన్నట్లు పార్టీ వర్గాలు స్పష్టత నివ్వడంతో కాస్త కుదుట పడ్డారు. కాగా ఇటీవల వరుసగా సినిమా షూటింగుల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్ ఆ వెంటనే వారాహి విజయ

(మిగతా 2లో)

ఆర్ఐఎన్ఎల్‌కు జాతీయ స్థాయిలో మరో ప్రసిద్ధ అవార్డు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఖర్చు నిర్వహణలో అత్యుత్తమ చర్యలకుగాను ప్రతిష్టాత్మక 18వ జాతీయ అవార్డులు-2022లో మొదటి స్థానాన్ని (నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్‌మెంట్) ఆర్ఐఎన్ఎల్ గెలుచుకుంది.

ఎదగాలనే సంకల్పంతో, యావత్ ఆర్ఐఎన్ఎల్ సమిష్టి కృషితో ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుండి 18వ జాతీయ కాస్ట్ మేనేజ్‌మెంట్-2022 ఎక్సలెన్స్ అవార్డులలో తయారీ-పబ్లిక్-మెగా విభాగంలో ప్రతిష్టాత్మకమైన మొదటి స్థానాన్ని ఆర్ఐఎన్ఎల్ గెలుచుకుంది.

"నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్‌మెంట్" ఐసీఏఐ ద్వారా సమర్థవంతమైన మరియు వినూత్న వ్యయ నిర్వహణ పద్ధతులను అమలు చేసిన సంస్థలను గుర్తించి, గౌరవించటానికి 2003లో స్థాపించబడింది. ఈ అవార్డు జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకమైనది.

18వ జాతీయ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్‌మెంట్ - 2022 - ప్రథమ బహుమతి

ఆర్ఐఎన్ఎల్‌కు అనేక వ్యయ తగ్గింపు కార్యక్రమాలు, వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, టెక్నో - ఎకనామిక్స్‌ను మెరుగుపరచడం మరియు ఉత్తమ వ్యయ నిర్వహణ పద్ధతులను అమలు చేసినందుకు గుర్తింపుగా అందించారు.

ఇంతకు ముందు కూడా ఆర్ఐఎన్ఎల్ ఖర్చు నిర్వహణలో అత్యుత్తమ ప్రతిష్టాత్మకమైన 17వ జాతీయ అవార్డులు - 2019లో కూడా "తయారీ-పబ్లిక్-మెగా కేటగిరీ" కింద మొదటి స్థానాన్ని గెలుచుకుంది.

భారత కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, భారత ప్రభుత్వం. డైరెక్టర్ జనరల్ డాక్టర్ సంజయ్ బహ్ల నుండి ఆర్ఐఎన్ఎల్ తరపున వి శాంత కుమార్, సిజెం, & సిఎఫ్ఓ,

(మిగతా 2లో)

సొంత నిధులతో ఎమ్మెల్యే వాసుపల్లి వితరణ

వాసుపల్లి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.

30వార్డ్ కొడివందాల వీధి, రెల్లి వీధిలో నివసించే నిరుపేద మహిళ అర్జల్ల ఎల్మాజ, చిన్నవయస్సులో (16 సంవత్సరాలకే) పెళ్లి చేసుకొని ఇద్దరు పిల్లలకి జన్మనిచ్చి, భర్త (అప్పలకొండ ఉరిపోసుకొని చనిపోయారు) ను కోల్పోయి (ఆమె వయస్సు ఇప్పుడు 20 సంవత్సరాలు)" పీకల్లోతు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా నంటూ తన తల్లి, ఇద్దరు పిల్లలతో ప్రజా దర్బార్‌కి వచ్చి విన్నవించుకున్న వెంటనే మానవతా దృక్పథంతో తన సొంత నిధులనుండి రూ.5,000/-లు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గారు అంతే కాకుండా వారి తల్లికి చిన్న వయస్సులో చదివించకుండా పెళ్లి చేసి వారి జీవితాలతో ఆడుకోవద్దని బుద్ధి చెప్పి తన ఇద్దరి పిల్లల భారం, నిరుపేద అయిన తన తల్లిపై పడకుండా ఉండేందుకు లక్కీ షాపింగ్ మాల్ యాజమాన్యంతో మాట్లాడి నెలకు 12,000/- జీతానికి, ఎల్మాజిని ఉద్యోగంలో చేర్పించడం జరిగింది. ఆమెతో వితంతు పెన్షన్‌కు దరఖాస్తు చేయించి, పిల్లలకు మంచి చదువు చెప్పిస్తానని భరోసా ఇచ్చారు.

మంగళవారం విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 39 వార్డ్ లక్ష్మీటాకీస్ బస్ స్టాప్ దగ్గరలో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు అనేక మంది ప్రజలు విచ్చేశారు.

ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజాదర్బార్‌కి ప్రజలు విశేష ఆదరణ లభిస్తోంది.

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రజా దర్బార్ వంటి కార్యక్రమాలతో ప్రజా సమస్యలు

(మిగతా 2లో)

రాగుల సాగును రెట్టింపు చేయాలి

విజయనగరం: రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు అన్నారు. దీనిలో భాగంగానే రేషన్ డిపోల ద్వారా రాగులు, జొన్నలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నిర్ణయించారని చెప్పారు.

చిరుధాన్యాలు, ధాన్యం సేకరణపై ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాలు, విజిలెన్స్, తూనికలు కొలతలు, వ్యవసాయ శాఖాధికారులతో, విజయనగరం కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ హనుమంతు అరుణ్‌కుమార్, పౌర సరఫరాల సంస్థ ఎండి వీరపాండ్యన్ మాట్లాడుతూ, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాల్సిన అవసరాన్ని, ప్రస్తుత పరిస్థితిని వివరించారు. తమతమ జిల్లాల్లోని చిరుధాన్యాలు ముఖ్యంగా రాగిపంట సాగు, దాని విస్తరణకు ఉన్న అవకాశాలను జాయింట్ కలెక్టర్లు పిపిటి ద్వారా వివరించారు. పంట విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

అన్ని జిల్లాల్లో రాగుల సాగును రెట్టింపు చేయాలని అధికారులను మంత్రి కారుమూరి ఆదేశించారు. ప్రభుత్వం రాగులకు రూ.3,480 చొప్పున మంచి గిట్టుబాటు ధరను అందిస్తోందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకొని, రాగులను సాగు చేయాలని కోరారు. ఎంత పండిస్తే అంతా కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర అవసరాలకు తగినంతగా రాగులు, జొన్నలు సాగవ్వడం లేదని, వీటి సాగును గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో ప్రబలుతున్న మధుమేహ, బిపి లాంటి జీవనశైలి వ్యాధుల నియంత్రణకు చిరుధాన్యాల వినియోగం చాలా అవసరమని పేర్కొన్నారు.

పరుగులుడు తమ వెంటే...

ఈ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, ఒకప్పుడు విజయనగరం

(మిగతా 2లో)

ముగ్గురు ఇంటర్ విద్యార్థులు అదృశ్యం

గాజువాకలో కేసు నమోదు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గాజువాకలోని ఒక ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కాలేజిలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు అదృశ్యమయ్యారు. వారి ఆచూకీ తెలిసిన వారు గాజువాక పోలీసులకు తెలపాలని గాజువాక పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజువాక నవాబ్ పేటకు చెందిన గంధ్రెడ్డి ఉమేష్ పవన్, యు దంతేశ్వర్ (బాబీ) ప్రియదర్శిని కాలనీకి చెందిన పిల్లలు దిలీప్ గాజువాక శ్రీ చైతన్య జూనియర్ కాలేజిలో - ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువు తున్నారు. ఈ నెల 24వ తేదీన ఉదయం వీరు గాజువాక నుంచి బయల్దేరి గంధ్రెడ్డి ఉమేష్ పవన్ సొంతూరు కె. కోటపాడు వెళ్లారు. అనంతరం తిరిగి ఇంటికి చేరుకోక పోవడంతో తల్లిదండ్రులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గాజువాక పోలీసులు తప్పిపోయిన ఇంటర్ విద్యార్థుల సమాచారాన్ని పలు చోట్లకు పంపి తెలుకుతున్నారు. వీరి సమాచారం తెలిసిన వారు. గాజువాక పోలీసులకు తెలపాలని కోరారు.

5వ జోన్‌లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోనల్ కార్యాలయం-5 (జ్ఞానపురం) కాన్వెంట్ జంక్షన్ పరిధిలో గల పెట్రోల్ బంక్ (పాత జఓసిఎల్ బంకు) లేది 14.07.2023 ఉదయం 11 గంటలకు 5వ జోన్‌లో కార్యాలయం జ్ఞానపురం నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు నిర్ణయించిన ప్రకారం పాట ఖరారు కాబడిన తర్వాత పాట మొత్తంలో నాలుగో వంతు సొమ్ము జిఎస్ తో కలిపి ధారావత్తు పొగ మిగిలిన సొమ్ము జిఎస్టితో కలిపి డి.డి. ద్వారా గాని బ్యాంకు గ్యారెంటీ గాని ఇవ్వవలెను.

తదుపరి వివరాల కొరకు 5వ జోన్ కార్యాలయం జ్ఞానపురం నందు పర్యవేక్షణ పని దినములలో సంప్రదించవచ్చునని తెలియజేశారు.

సచివాలయాల ద్వారా నిరంతర పౌర సేవలు అందించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాల ద్వారా నిరంతరం పౌర సేవలు అందించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. మంగళవారం ఆమె గాజువాక జోనల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎస్.సి. కాలనీ లోని సచివాలయం నెంబర్ 1086424 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె కార్యదర్శుల హాజరు మూమెంట్ రిజిస్టర్ డైరీల తో పాటు కార్యదర్శులు వేసుకునే డ్రెస్ కోడ్ ను పరిశీలించి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సౌలభ్యం కొరకు దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ ప్రవేశపెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, దానిని నిర్వీర్యం చేయకుండా కార్యదర్శులు ప్రజల అవసరాలను తీర్చాలని ఆదేశించాడు. ప్రజలు పెట్టుకున్న స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ప్రజలకు అందించే ఇళ్ల పట్టాలు, పింఛన్, జగనన్న తోడు, విద్యాదీవన తదితర సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందేటట్లు చూడాలన్నారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా ప్రజలు పెట్టుకున్న అర్జీలను నిర్ణీత సమయానికే పరిష్కరించేలా చర్యలు తీసుకొని ప్రజల మన్ననలు పొందాలన్నారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత ఎక్కువగా మేలు జరగాలనే ఉద్దేశంతోనే జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వ్యవసాయ, పశుసంవర్థక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ), ప్రత్యేక కమిషనర్ (రైతు భరోసా కేంద్రాలు), జగనన్నకు చెబుదాం కార్యక్రమం కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి గోపాలకృష్ణ ద్వివేది అన్నారు. మంగళవారం గోపాలకృష్ణ ద్వివేది జిల్లాలో పర్యటించి.. వివిధ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

తొలుత ఆయన జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, టీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి, కాకినాడ ఆర్డీవో, పెద్దాపురం ఇన్చార్జ్ ఆర్డీవో ఎస్వీవీ సత్యనారాయణ తదితరులతో కలిసి పెద్దాపురంలో ఉన్న వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలోని బాలికలతో ముచ్చటించి మధ్యాహ్న భోజనం మెనూ, మరుగుదొడ్లు, పాఠశాలలో విద్యా బోధన, ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. లలిత ఇండస్ట్రీస్ సీఎస్ఆర్ నిధుల సహకారంతో సమకూర్చిన టివీ, ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. విద్యార్థులకు ట్రంకుపెట్టెలను అందజేశారు. అనంతరం పెద్దాపురం మండలం, వాలు తిమ్మాపురం గ్రామంలో ఉన్న యాంగ్లిన్ లాజిస్టిక్ కోల్డ్ స్టోరేజ్లు అధికారులతో కలిసి పరిశీలించారు. కోల్డ్ స్టోరేజిలో నిల్వ చేసిన చింతపండు, మామిడి తాండ్ర ఇతర నిత్యావసర సరుకులను పరిశీలించారు. కార్యక్రమంలో పెద్దాపురం డీఎల్డీవో కేవీస్వీ ప్రసాద్, తహసీల్దార్ వి.జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన కల్పించాలి: సామర్లకోట వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని.. వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు. భూసార పరీక్షలకు సంబంధించి మట్టి నమూనాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు మేలు జరిగే విధంగా భూసార పరీక్షలు మరింత ఎక్కువగా చేయాలని ఆదేవిధంగా భూసార పరీక్షలు వల్ల జరిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సామర్లకోట మండలం, ఉండూరు గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు, విత్తనాలు, ఎరువులు అందజేశారు. రైతులతో మాట్లాడి అర్జీకేల ద్వారా అందుతున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై రైతులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా కౌలు రైతు కార్డు (సీసీఆర్సీ) ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు.

పంచాంగం

బుధవారం 28-06-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : శు. దశమి రా. 10.35
నక్షత్రం : చిత్త ప. 12.26
వర్జ్యం : సా. 06.01 ల 07.40

కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి గోపాలకృష్ణ ద్వివేది

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా విద్యాశాఖ అధికారులు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి కాకినాడ పట్టణం శ్రీరామ్నగర్ మున్సిపల్ హైస్కూల్లో జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ పాఠశాలలో రైజ్ ప్రోగ్రాం కింద శిక్షణ పొందిన విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు అనర్గళంగా ఇంగ్లిష్లో మాట్లాడిన విధానానికి మెచ్చుకొని రైజ్ సమన్వయకర్త జ.ప్రసాద్కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. వైద్య అధికారులతో మాట్లాడి ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాన్సిస్టు, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెదపూడి మండలం జి.మామిడాడ గ్రామంలో జగనన్న కాలనీని హౌసింగ్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో జలజీవన్ మిషన్, హౌసింగ్ నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. సవరర్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద నిర్మించుకున్న లబ్ధిదారు మందాది పద్మ గృహప్రవేశ అధికారి గోపాలకృష్ణ దివేది..జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లాతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న ప్రజలు కాలనీలో రహదారులు, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకు రాగా త్వరలోనే ఈ పనుల పూర్తికి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. పర్యటనలో హౌసింగ్ డీడీ బి.సుధాకర్ పట్నాయక్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాస్, ఆర్డీవో ఎస్వీవీ సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

(మొదటి పేజీ తరువాయిలు)

విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

ఉంటారని వివరించారు. ఈ పీహెచ్సీలో ఇకపై 215 మందులు, 65 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ పీహెచ్సీల్లో గతంలో మనం ఎప్పుడూ చూడని విధంగా ఓపీ, టెలీమెడిసిన్, ఈహెచ్ ఆర్, వైద్య పరీక్షలు, స్పెషాలిటీ వైద్య సేవలు, ఉచితంగా మందులు లాంటి సేవలు ఇకపై అందుతాయని వివరించారు. ప్రజలకు 24 గంటలూ సేవలు అందిస్తుందన్నారు.ఒక్క కణితి గ్రామంలోనే కాకుండా ఈ రాష్ట్రంలోని అన్ని పీహెచ్సీలను ఇలానే అభివృద్ధి చేశామని చెప్పారు. మొత్తం1125 పీహెచ్సీలల అధునికీకరణ, నూతన భవనాల నిర్మాణం కోసం రూ.670 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. రాష్ట్రంలో 10,032 వైఎస్సార్ హెల్త్ క్లినిక్లను నిర్మిస్తున్నామని తెలిపారు. అందుకోసం ఏకంగా రూ.1692 కోట్లనుఖర్చు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 121 పీహెచ్సీలు, 42 ఏరియా ఆస్పత్రుల అధునికీకరణ కోసం మొత్తం రూ.1,223 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వైద్య కళాశాలల నిర్మాణం కోసం రూ.8,500 కోట్లు ఖర్చు చేసేందుకు సైతం ప్రభుత్వం వెనుకాడటం లేదని వెల్లడించారు. టీచింగ్ ఆస్పత్రుల అధునికీకరణకు ఏకంగా రూ.3820 కోట్లు కేటాయించారని వివరించారు. ఇలా 16,855 కోట్ల రూపాయల ఖర్చుతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి ఆస్పత్రుల వరకు మొత్తం అన్నింటినీ అభివృద్ధి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్న సామాన్య ప్రజలందరూ ఈ పీహెచ్సి ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

అన్ని వార్డులలో పట్టణ ఆరోగ్య కేంద్ర సేవలు: మేయర్ గొలగాని హరి వెంకట కుమారి.

జీవీఎంసీ పరిధిలో ఉన్న అన్ని వార్డులలో ప్రజలందరికీ వైద్యం అందించేందుకు పట్టణ ఆరోగ్య కేంద్రాలు నిర్మించడం జరిగిందని అన్నారు. ప్రజలకు అందుబాటులో వారి ప్రాంతంలోనే ఈ ఆసుపత్రులను నిర్మాణం జరిగినట్లు తెలిపారు. ప్రజలందరూ వినియోగించుకోవాలని మేయర్ కోరారు.

సామాన్య ప్రజలకు కార్పొరేట్ వైద్యం : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని గారు ఈ ఆరోగ్య కేంద్రాలను నిర్మాణాలు గావించి ప్రారంభించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు . మంత్రిగారు చొరవతో ఇది సాధ్యమైంది అని అన్నారు. ఇక్కడ నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రాలు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఉన్నాయని, ప్రజలందరూ ఈ సౌకర్యాలు వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ ప్రారంభోత్సవంలో కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, , జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , డిఎం& హెచ్వో జగదీశ్వరరావు , అర్&బి ఎస్.ఇ కాంతిమతి, కార్పొరేటర్లు ఇతర అధికారులు, వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌కు అనారోగ్యం

యాత్ర చేపట్టారు. ఇప్పటికే తూర్పుగోదావరి జిల్లాను చుట్టేసిన ఆయన ఇప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. పవన్ ప్రస్తుతం వాలుగు సినిమాల్లో నటిస్తున్నారు. సముద్ర ఖని దర్శకత్వంలో పవన్ నటిస్తోన్న బ్రో జులై 28న విడుదల కానుంది. ఇందులో మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ మరో హీరోగా నటిస్తున్నాడు. ఈరోజు విడుదలైన పవన్, సాయి తేజ్‌ల పోస్టర్‌కు వివరితమైన రెస్పాన్స్ వచ్చింది. 'బ్రో' తో పాటు సుజిత్ దర్శకత్వంలో 'ఓజీ', హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్, క్రిష్ దర్శకత్వంలో హరిహరవీరమల్లు మూవీస్‌లో నటిస్తున్నారు

ఆర్‌బిఎస్ఎల్‌కు జాతీయ స్థాయిలో మరో ప్రసిద్ధ అవార్డు

డి చిన్నారావు, డిజిఎం ఈ ప్రత్యేక బహుమతిని న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 23 జూన్ 2023న జరిగిన ఒక కార్యక్రమంలో అందుకున్నారు. ,

ప్రతిష్టాత్మకమైన 18వ జాతీయ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్‌మెంట్-2022లో జాతీయ స్థాయిలో మొదటి బహుమతిని గెలుచుకున్నందుకు మొత్తం ఆర్‌బిఎస్ఎల్ సిబ్బందిని అతుల్ భట్, సిఎండి, ఆర్‌బిఎస్ఎల్ అభినందించారు.

సొంత నిధులతో ఎమ్మెల్యే వాసుపల్లి వితరణ

పరిష్కరించడం పట్ల ప్రజా దర్బారు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ముఖ్యంగా 35వార్డు పరిధిలో దక్షిణ నియోజకవర్గం విశాఖ వన్ టౌన్ ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్లో క్రీడలను ప్రోత్సహించే దిశగా సుమారు వారం రోజులు జరిగే పుట్బాల్ టోర్నమెంట్ ని చరిత్ర కలిగిన ఎంతో చారిత్రాత్మక నేపథ్యం కలిగిన ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం లో ఈ టోర్నమెంట్స్ నిర్వహించుకునేందుకు వీలుగా వారికి ఉచితంగా వారం రోజులుగాను జీవీఎంసీ అధికారులతో మాట్లాడి పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

35వార్డు పరిధిలో ప్లాస్టిక్ వ్యాపారులు ఆంధ్ర ప్రదేశ్ జీవో ప్రకారంగ 120 మైక్రాన్ 75 మైక్రాన్ ప్లాస్టిక్ అమ్మకోచుచు అని జిఓ ఉన్నా వ్యాపారులు వ్యాపారం చేసుకునేందుకు వ్యాపారంలో అధికారులతో ఎదుర్కొంటున్న సమస్యలను 35వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ ఎళ్ళురి భాస్కర రావు గారికి తెలియజేయగా సమస్యను వెంటనే విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే గౌ"శ్రీ" వాసుపల్లి గణేష్ కుమార్ గారి దృష్టికి ప్రజా దర్బార్ లో తీసుకొనివచ్చి సమస్యను వెంటనే పరిష్కరించి ఆ వ్యాపారులకు నిరభ్యంతరంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవో ప్రకారంగ 75 మైక్రాన్ 120 మైక్రాన్ గల ప్లాస్టిక్ సంచులతో వ్యాపారం చేసుకోవాలని జివిఎంసి అధికారులు ఎటువంటి ఇబ్బందులు పెట్టరని హామీ ఇవ్వడం జరిగింది సమస్యపై స్థానిక దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ చూపిన చొరవకు వ్యాపారులు అందరు కూడా ఆనందం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ కొరకు అర్జీలు స్వీకరించి వెంటనే జిల్లా విద్యాధికారిణి & స్కూల్ హెడ్ మాస్టర్స్ తో మాట్లాడి అడ్మిషన్స్ కల్పించడం జరిగింది..

ప్రైవేట్ సెక్టార్ & జీవీఎంసీ శానిటేషన్ ఎంగ్ లో లో జాబ్స్ కావాలని కోరిన వినతులకు సంబదించిన అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే.

ప్రజలు ఇల్లు స్థలాలు హామీ పత్రాలు ఇచ్చినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఇళ్ల స్థలాల రానివారికోసం కార్యకర్తలు ఇళ్ల స్థలాల కోసం జిల్లా కలెక్టర్ గారిని మంజూరు చేయాలని కోరారు.

నిరుద్యోగ యువకులు జాబ్స్ కల్పించాలని, పెన్షన్స్ కొరకు, పాడైన రోడ్లు, కాలువలు పునఃనిర్మాణం కొరకు, అంగనవాడీ భవనాలు పునరుద్ధరణ కొరకు వినతి పత్రాలు సమర్పించారు.

అయా సమస్యలు పరిష్కరించడంపై అధికారులతో వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎస్కెఎంఎల్ ఫైర్మన్ కొల్లి సింహాచలం, 35వార్డ్ కార్పొరేటర్ ఎళ్ళురి భాస్కర రావు, 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు, 30వార్డ్ ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాల రావు, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముబజిఖాన్, సౌత్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ బోణి దేవా, %ఖాఖీ% ట్రస్టీ ధనలత, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, వైస్సార్సీపీ స్టేట్ నాయకులు, జిల్లా సీనియర్ నాయకులు బాబ్జి, నాగల్ల సతీష్, వడ్డాది దిలీప్, ఆది, తిత్తి కృష్ణచేణు సలీం, సుధాకర్, అశోక్, సురేష్, రామరాజు, వాసు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సప్తపరిహారం ఇవ్వకుండానే కూల్చివేతలు

సమయంలో దొంగల్లా వచ్చి కొట్టేస్తుందడంపై ఎందుకు అధికారుల్ని నిలదీయరు? అంటూ ఆరోపిస్తున్నారు. జీవీఎంసీకి చెందిన టీఎం స్మార్ట్ కాంప్లెక్సు, వన్‌టౌన్ స్టేడియం వంటివి శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకోని కమిషనర్ తమ పాట్లగొట్టే ప్రయత్నం చేస్తున్న నేతలు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. లెక్కాపత్రం లేని విధంగా రౌడీల్లా మీద పడిపోతున్నారని జీవీఎంసీ అధి కారుల్ని నిందిస్తున్నారు. కనీసం జాయింట్ కలెక్టర్‌తో చర్చలేవీ లేకుండానే, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. మంగళవారం తమకు జరిగిన అన్యాయంపై కోర్టుకు వెళ్లామని హెచ్చరించారు. ఇదే విషయమై జోన్-4 కమిషనర్ విశాఖ సమాచారమ్ దినపత్రిక ఆరా తీయగా వ్యాపారస్తులకు మూడున్నరేళ్లుగా చెబుతున్నా సహకరించడం లేదని, నిబంధనల మేరకే వ్యవహరిస్తున్నామని, రోడ్డు విస్తరణకు సహకరించాల్సిందేనని తెలిపారు.

రాగుల సాగును రెట్టింపు చేయాలి

జిల్లాలో రాగిపంట సాగు ఎక్కువగా ఉండేదని అన్నారు. సాగునీటి సదుపాయాలు పెరిగిన కారణంగా, రాగి స్థానంలో వరి, ఉద్యాన పంటల సాగు పెరిగిందని చెప్పారు. ప్రస్తుత అవసరాల రీత్యా రాగి సాగును పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రైతు శ్రమకు తగిన గిట్టుబాటు ధరను కల్పించి, పూర్తి సహకారాన్ని అందించినప్పుడే రాగుల సాగు పెరుగుతుందని సూచించారు. ఆ దిశగా అధికారులు యోచన చేసి, రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ విషయంలో వ్యవసాయాధికారులదే కీలక పాత్ర అని అన్నారు. ఏ పంట లాభదాయకమో, దానిని ఎంచుకొనే స్వేచ్ఛ రైతుకు ఉందని స్పష్టం చేశారు. అతికక్కువ పెట్టుబడితో రాగిని సాగు చేయవచ్చని, భారీ తుఫానులు వస్తే తప్ప ఈ పంటకు నష్టం వాటిల్లదని అన్నారు. పంట దిగుబడిని పెంచితే, సాగు విస్తీర్ణం కూడా పెరుగుతుందని సూచించారు.

ధాన్యం మిల్లుల్లో సిసి కెమేరాలు, డ్రయ్యర్ల ఏర్పాటు కోసం రుణ సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. చెల్లించిన బ్యాంకు గ్యారంటీలను బట్టి కాకుండా, మిల్లింగ్ చేసే సామర్థ్యాన్ని బట్టే, రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలని మంత్రి స్పష్టం చేశారు. గత ఏడాది జిల్లాలో ధాన్యం దిగుబడి గణనీయంగా పెరిగిందని, అయినప్పటికీ ఎక్కడా ఎటువంటి ఇబ్బంది రాకుండా, ధాన్యం కొనుగోలు ప్రక్రియను చక్కగా పూర్తి చేశారని, అధికారులను మంత్రి అభినందించారు. ఈ ఏడాది కూడా ఎటువంటి సమస్యా ఉత్పన్నం కాకుండా, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. పరుణుడు తమ పార్టీలో చేరిపోయాడని, అందువల్ల ఈ నాలుగేళ్లు సకాలంలో వర్షాలు పడి, పంటలు బాగా పండుతున్నాయని బొత్స చమత్కరించారు.

జులై నుంచి గోధుమపిండి పంపిణీ

జులై నుంచి రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో కిలో రూ.16 చొప్పున ఫోర్టిఫైడ్ చెక్కి గోధుమపిండిని రేషన్ డిపోల ద్వారా పంపిణీ చేయనున్నట్లు మంత్రి కారుమూరి నాగేశ్వరావు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గోధుమ పిండిని పంపిణీ చేయడానికి, ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు చెప్పారు. పౌర సరఫరాల వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి వినూత్నమైన మార్పులను తీసుకువచ్చారని చెప్పారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, గత సీజన్‌లో 98 శాతం మందికి డబ్బులు జమ చేశామని చెప్పారు. గోనె సంచులు, రవాణా ఛార్జీలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. ప్రతీ ధాన్యం మిల్లులో తప్పనిసరిగా డ్రయ్యరు, సిసి కెమేరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనివల్ల రాష్ట్రస్థాయి నుంచే మిల్లులపై పర్యవేక్షణ చేయవచ్చని అన్నారు. వచ్చే సీజనులో మూడు లేదా నాలుగు రోజుల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారానే ధాన్యం కొనుగోలు చేయమని రైతులు అడుగుతున్నారని, ఇది తమ ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. గిరిజనులు పండించే చిరుధాన్యాలను సంతల్లో కూడా సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కందిపప్పు లభ్యత అంతగా లేదని, ఆగస్టు నుంచి దీనిని సరఫరా చేస్తామని మంత్రి ప్రకటించారు. ఎక్కడైనా రేషన్ సరుకులకు అధిక ధరలు వసూలు చేసినా, ఎండియు వాహనదారులు అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్యాస్ సిలండర్ ను ఇంటికి సరఫరా చేసేందుకు, తూకంలో మోసాలకు పాల్పడినా, అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే సర్కిల్‌లో సరఫరా చేసే గ్యాస్ సిలండర్కు అదనపు ఛార్జీలను చెల్లించాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. గోధుమ పిండి పంపిణీని మంత్రులిద్దరూ ఈ సందర్భంగా లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ హనుమంతు అరుణ్‌కుమార్, పౌర సరఫరాల సంస్థ ఎండి వీరపాండ్యన్, విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, శ్రీకాకుళం జెసి నవీన్‌కుమార్, అనకాపల్లి జెసి జాన్సీ, ఆరు జిల్లాల పౌర సరఫరాల అధికారులు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లు, విజిలెన్స్, తూనికలు కొలతలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 28-06-2023

మనస్సు

అన్ని రోగాలకూ కారణమూ "మనస్సే", విరుగుడూ "మనస్సే".

"జపాన్ శాస్త్ర వేత్తలు చేసిన వివిధ ప్రయోగాలలో ఆశ్చర్య కర విషయాలు వెలుగు చూశాయి. ఇంత కాలం మనం "గుడ్డి"గా నమ్ముతున్న అనేక ఆరోగ్య సమస్యలకు మూలాలు మనం తీసుకునే ఆహారం లో లేవని,"మనం జీవించే విధానం లోనే ఉన్నాయని" మనసును హాయిగా ఉంచు కున్న వారికి ఏ రోగాలు రావని వారు తేల్చి చెబుతున్నారు. అమెరికాలో జరిగిన మరో సర్వేలో కూడా మనసు బాగున్న వారు ఎక్కువ కాలం జీవిస్తున్నారని తేల్చారు. మనసు కలత బారితే లేని పోని ఆలోచనలు చోటు చేసుకుని వాటి నుంచి బైటపడ డానికి "బలహీనతలు" పెంచు కోవడం, వాటికి బానిసలై "దురలవాట్ల" పాలై పోవడం వంటివి చేస్తున్నారని వారు తేల్చారు. ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా డాక్టర్లు కీలక రోగాలకు మందులు ఇవ్వడం తగ్గించి, "జీవన శైలి"ని సరి దిద్దే పనిలో పడ్డారు.

అందుకే డయాబిటిక్, బిపి వంటి నిరంతర అనారోగ్యకర అంశాలకు డాక్టర్లు ట్రీట్ మెంట్ ఇచ్చే పద్ధతి మార్చు కున్నారు.

ఇది వరకు తిన కూడదు. అన్న అన్ని రకాల ఆహారాన్ని నిరభ్యంతరంగా తిన మంటున్నారు.

పొద్దుటే వాకింగ్ వెళ్ళే వారు ప్రశాంతమైన మూడ్‌లో ఉండాలని అందు కోసం నచ్చిన పాటలు విన మంటున్నారు.

ఏం చేస్తే ఉత్సాహంగా అనిపిస్తుందో అది చేయ మంటున్నారు. కొందరు "వాకింగ్" ఇష్టపడితే మరి కొందరు జిమ్‌కు వెళ్ళాలను కుంటారు. ఇంకొందరు "బ్రిస్క్‌వాక్" చేయాలనుకుంటే, ఇంకొందరు "స్టైయిర్ కేస్ వాక్" చేయాలను కుంటుంటారు. అందుకని డాక్టర్లు పేషెంట్ల ఇష్టానికే విడిచి పెట్టి ఎంత కొంత వ్యాయామం మాత్రం చేయ మని సూచిస్తున్నారు.

ఒక్క సారిగా వీరి వైఖరి ఇలా మారి పోడానికి కారణం సరికొత్త అధ్యయనాలలో వెలుగు చూస్తున్న అంశాలే కారణం.

ఇలా వెల్లడైన అనేక పరి శోధనల ఫలితాలలో జపాన్ శాస్త్రవేత్తల పరిశోధన, అధ్యయనం సరికొత్తది. దీనిలో పాల్గొన్న సైంటిస్టులు ఏం చెబు తున్నారో చూద్దాం.

"మానసిక ఒత్తిడి" వల్ల గ్యాస్ : కడుపులో గ్యాస్ సమస్యను వాయువు అంటారు. ఇది రాప డానికి, ముదరడానికి కారణం ఆహార లోపాల వల్ల కాదట. "మానసిక ఒత్తిడి" వల్ల ఎక్కువ వస్తుందట

"ఆవేశ కావేశాల" వల్లే అధిక రక్తపోటు : ఉప్పు ఎక్కువగా తినే వారి కంటే "ఆవేశ కావేశాలను" అదుపులో పెట్టుకోని వారిలోనే "అధిక రక్తపోటు" ఎక్కువట !

"అతి బద్ధకం" వల్ల చెడు కోలెస్టరాల్ ::

కొవ్వు పదార్థాలు తినేవారిలో కంటే అతిబద్ధకం వలన కొవ్వు పెరిగిన వారిలోనే చెడు కోలెస్టరాల్ ఎక్కువట!

"మధుమేహం" సమస్య: తీపి పదార్థాలు అధికంగా తినే వారిలో కంటే, "అధిక స్వార్థం", "మొండితనం" ఉన్నవారి లోనే ఎక్కువట ! "అతి విచారం" వల్ల ఆస్త్మా. ఊపిరి తిత్తులకు గాలి అందక పోవడం కంటే, అతివిచారం వల్లనే ఊపిరి తిత్తులలో మార్పులు వచ్చి ఆస్త్మా వస్తుందట.

"ప్రశాంతత" లేక గుండె జబ్బులు : ధమనుల్లో రక్తం ప్రసరణ లోపాల కంటే ప్రశాంతత లోపించడం వల్లనే గుండె కొట్టు కోవడంలో మార్పులు వస్తున్నాయట. అందువల్ల మనిషికి గుండెజబ్బులు వస్తున్నాయట. మొత్తం మీద శరీరంలో వచ్చే సర్వ రోగాలకు "మూల కారణాలు" తరచి చూస్తే "ఆహార అలవాట్ల" వల్లకాదని లైఫ్ స్టయిల్ సంబంధ మైన వేనని తెలుస్తోంది. అందుకు వారు వివిధ కారణాలను చూపించారు. వారి అధ్యయనం ప్రకారం

50% ఆధ్యాత్మికత లోపంవల్ల 25% మానసిక కారణాల వల్ల 15% సామాజిక, స్నేహబాంధవ్యాల లోపం వల్ల 10% శారీరక కారణాల వల్ల రోగాలు వస్తున్నాయి. అందువల్ల "కడుపు మాడ్చుకుని" ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరాటపడేకన్నా, "జీవన శైలి"ని మార్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మేలని జపాన్ సైంటిస్టులు అంటున్నారు.

వీరి సూచనల ప్రకారం మనం ఆరోగ్యంగా ఉండాలంటే స్వార్థం, కోపం, ద్వేషం, శత్రుత్వం, ఆవేశం, అసూయ, మొండితనం, బద్ధకం, విచారం, వంటి "వ్యతిరేక భావాల"ను వదిలించు కోవాలి.

కారుణ్యం, త్యాగం, శాంతం, క్షమ, నిస్వార్థం, స్నేహభావం, సేవాభావం, కృతజ్ఞత, హాస్య ప్రియత్వం, సంతోషం , సానుకుల దృక్పథం పెంచు కోవాలి.

92 వ వార్డులో పర్యటించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ మంగళవారం 8వ జోన్ 92వ వార్డు పరిధిలోని గోపాలపట్నం ఆర్.ఆర్. వెంకటాపురం, కరపపాలెం, నరవ మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ తదితర ప్రాంతాలలో కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్ రావు తో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెంకటాపురం, కరపపాలెంలో పారిశుద్ధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పారిశుద్ధ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతిరోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ జరుగుతున్న తీరును ఆరా తీశారు. నిర్ణీత సమయానికే క్లాప్ వాహనాలు నిర్దేశించిన పాయింట్లలో ఉండాలని ఆదేశించారు. వెంకటాపురంలో కాలువలలో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని మధ్యాహ్నం పారిశుద్ధ కార్మికులచే వాటిని తీయించాలని ఆదేశించారు.

గోపాలపట్నం నుండి సింహాచలం వెళ్లే ప్రధాన రహదారి, అలాగే ఇందిరా నగర్, జ్యోతినగర్ కాలనీలోని రహదారి కూడా వెడల్పు చేయాలని, కరపపాలెం పార్కు అభివృద్ధి పరచాలని, వెంకటాపురం నుండి కొత్తపాలెం మీదుగా నరవకు వెళ్లే రహదారులు ఆధునికరించాలని, వెంకటాపురం బరియల్ గ్రౌండ్ ను ఆధునికరించాలని, నరవ గెడ్డ ఆధునీకరణ తదితర పనులు చేపట్టాలని కమిషనర్ దృష్టికి కో-ఆప్షన్ సభ్యులు తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ కొన్ని పనులకు అంచనాలు తయారు చేయాలని, మరికొన్ని పనులు అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షణ ఇంజనీర్ రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోషి, ఏఎంఓహెచ్ రాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో సోలార్ పవర్ ప్లాంట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సి.ఎస్.ఆర్ కింద కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజిహెచ్)లో 50 లక్షల విలువైన సోలార్ పవర్ ఏర్పాటు నిమిత్తం ఎంవోయూ కార్యక్రమం జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని ఆధ్వర్యంలో జరిగింది . మంగళవారం ఉదయం గాజువాక మండలం, కణితి యుపిహెచ్సి ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎంవోయూ కార్యక్రమం జరిగింది. కింగ్ జార్జ్ హాస్పిటల్ , ఆర్బులార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ తో కెజిహెచ్‌లోని సిఎస్ఆర్ బ్లాక్ రూఫ్ టాప్‌లో సౌర విద్యుత్‌ను ఇన్‌స్టాలేషన్ చేయడానికి ఎంఒయుపై సంతకం జరిగింది. ఎంఓయూపై AMNS వైజాగ్ అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. రవీంద్రనాథ్ మరియు KGH సూపరింటెండెంట్ పి. శివానంద మంత్రి విడదల రజిని సమక్షంలో సంతకాలు చేశారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద వైజాగ్ అసెట్‌కు చెందిన ఆర్బులార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ చేపట్టిన ఈ సోలార్ పవర్ ఇన్‌స్టాలేషన్ ద్వారా కేజిహెచ్ లో విద్యుత్ ఖర్చును తగ్గించడంలో సహాయపడుతుందని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, D.S.వర్మ, AMNS ఇండియా లిమిటెడ్ హెడ్-HR&అడ్మిన్, వైజాగ్ అసెట్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పహారాలో గంగవరం పోర్టు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశంలోనే అతి లోతైన పోర్టుగా ముద్రవేసుకున్న గంగవరం పోర్టు కార్మిక హక్కులకు అదే సాగరంలో కలిసేస్తుందన్న ఆందోళన కార్మికులోకంలో నెలకొంటోంది. గడచిన 14 ఏళ్లుగా వేతనాల పెంపునకు నోచుకోని కార్మిక వర్గం బిక్కుబిక్కుమంటూ ఖాకీల కనుసన్నల్లో పని చేస్తుందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతుంది. గంగవరం పోర్టు నిర్వాసిత, నిర్వాసితేతర కార్మికులు 2.5 వేల మంది వరకూ పని చేస్తున్నారు. వీరిలో 530 మంది గంగవరం, పరిసర ప్రాంతాలకు చెందిన నిర్వాసిత కార్మికులు ఉన్నారు. వీరిలో అధికులు మత్స్యకారులు. గంగవరం పోర్టు నిర్మాణంతో చేపల వేట సాగక నిర్వాసితులుగా పోర్టులో ఉపాధి పొందుతున్నారు. అయితే ఏడాది క్రితం వరకూ గంగవరం పోర్టు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో కొనసాగింది.

రోటరి గోల్డ్‌కు 12 ప్రతిష్టాత్మక అవార్డ్‌లు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్‌కు 12 ప్రతిష్టాత్మకమైన అవార్డ్‌లను అవార్డ్స్ కమిటి ప్రకటించి రోటరి గవర్నర్ భాస్కర్‌రామ్ చేతుల మీదుగా అందజేసారు. విజయనగరం రోటరి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన రోటరి డిస్ట్రిక్ట్ అవార్డ్‌ల ప్రదానోత్సవ సమావేశంలో కృష్ణా నుండి శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల వరకు ఉన్న రోటరి క్లబ్‌లన్నీ పాల్గొన్నాయి.

రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్‌కు ఉత్తమ అధ్యక్షులుగా కృష్ణప్రకాష్, ఉత్తమ కార్యదర్శిగా వడ్డాది ఆదిత్యలకు ప్రత్యేక వ్యక్తిగత అవార్డ్‌లను గవర్నర్ భాస్కర్‌రామ్ అందించారు. క్లబ్ అభివృద్ధిలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి (సి.ఎస్.ఆర్) నిధులను సమీకరించినందుకు గాను అధ్యక్షులు కృష్ణప్రకాష్‌కు మరొక ప్రత్యేక అవార్డ్‌ను అందజేసారు. అంతర్జాతీయ రోటరీకి ఎండోమెంట్ ఫండ్ అందించినందుకు డా॥ ఎస్.వి.ఎస్.రావు, రోటరి గోల్డ్ క్లబ్ అధ్యక్షులు డిస్ట్రిక్ట్ ఫౌండేషన్ సెమినార్ విజయవంతంగా నిర్వహించినందుకు ప్రత్యేక అవార్డ్‌ను అందజేసారు. సి.ఎస్.ఆర్. ప్లాటినం అవార్డ్, పాల్ హరిస్ పేరిట విరాళాలు అందజేసినందుకు ప్రత్యేక అవార్డ్, రోటరి బ్లడ్ బ్యాంక్‌లో అత్యాధునిక పరికరాల ఏర్పాటులో కృష్ణ చేసినందుకు నావెల్ ప్రాజెక్టుగా గుర్తించి ప్రత్యేక అవార్డ్‌ను అందజేసారు. ఎండ్ పోలియో విభాగంలో పోలియో ఫండ్ అందజేసినందుకు క్లబ్ పూర్వాధ్యక్షులు అజయ్‌రెడ్డి, డా॥ ఎస్.వి.ఎస్.రావులకు మరియు ప్రత్యేక ఎప్రిసియేషన్ అవార్డ్‌గా జిస్ట్రెంట్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన చౌదిశెట్టి పద్దరాజుకు ప్రత్యేక అవార్డ్‌తో సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు కృష్ణప్రకాష్ మాట్లాడుతూ క్లబ్ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ అధిక సంఖ్యలో అవార్డ్‌లను అందించినందుకు గవర్నర్ భాస్కర్‌రామ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. బ్లడ్ బ్యాంక్ అవార్డ్‌ను కార్యదర్శి చార్మినార్ వర్మ అందుకున్నారు.

దేవాదాయ, ధర్మాదాయ ఆస్తుల జాబితా ఇవ్వండి

రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కోరిన సమాచారాన్ని దరఖాస్తుదారునికి వారం రోజుల్లోగా అందజేయాలని అనకాపల్లి జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారి ఎస్.రాజారావును రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశించింది. కేసు వివరాలు, అనకాపల్లి, కశింకోట మండలాలు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) అనకాపల్లి జోన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ ధారిటబుల్, హిందూ మతపరమైన సంస్థలు, ఎండోమెంట్స్ చట్టం-1987 పరిధిలోకి వచ్చే ఆస్తులు, కార్యాలయం విధులు, బాధ్యతలు, సేవలకు సంబంధించిన 17 అంశాల తాజా ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1) (బి) కాపీలను కోరుతూ సమాచార హక్కు, వినియోగదారుల రక్షణ చట్టాల ఉద్యమకర్త కాంగ్రేసుల వెంకటరమణ 2022 మార్చి 16న జిల్లా దేవాదాయ, దర్మాదాయ శాఖ కార్యాలయానికి దరఖాస్తు చేశారు. నిర్ణీత గడువులోగా సమాచారం ఇవ్వకపోవడంతో అదే ఏడాది మే 9న విశాఖపట్నంలోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌కు మొదటి అప్పీలు చేయగా కనీసం స్పందించలేదు. దీంతో సమాచారం కోరి ఏడాది దాటినా ఇవ్వలేదని, ఆర్టీఐ చట్టం అమలులో బాధ్యతారాహిత్యంగా, నిర్లక్ష్యంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ వ్యవహరిస్తుందంటూ కాంగ్రేసుల వెంకటరమణ రాష్ట్ర సమాచార కమిషన్‌కు అప్పీలు చేశారు. ఈ నేపథ్యంలో గత నెల 25న రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో కేసు విచారణ జరిగింది. విచారణలో ఇరువర్గాల వాదనలు విన్న ఆర్టీఐ కమిషనర్ శ్రీనివాసరావు తీర్పు కాపీ అందిన వారం రోజుల్లోగా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని అందజేయాలని ఆదేశిస్తూ ఈ కేసు (అప్పీలు సంఖ్య : 19033/ఎస్ఐసీ-ఆర్టీఎస్ఆర్/2022)లో తీర్పు ఇచ్చారు. విచారణకు జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారి సీపాన రాజారావు

హాజరయ్యారు.

దీర్ఘకాలిక సెలవులో సీపాన రాజారావు

అనకాపల్లి జిల్లా అధికారిగా విధులు నిర్వహించలేనని తక్షణం తనను బాధ్యతల నుంచి తప్పించాలని కోరుతూ పలు పర్యాయాలు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులను ప్రస్తుతం జిల్లా అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సీపాన రాజారావు కోరినా ఫలితం లేకపోవడంతో ఈ నెల 15 నుంచి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోయారు. గుండెనొప్పి, అనారోగ్య సమస్యల కారణంగా వచ్చే నెల 18వరకు సెలవు మంజూరు చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి ఆయన లేఖ పంపారు. రాజకీయ ఒత్తిళ్లు, అనకాపల్లి నియోజకవర్గంలోని దేవాలయాల ట్రస్టుబోర్డుల నియామకాలకు సంబంధించిన అంశాలు సెలవుపై వెళ్లిపోవడానికి కారణాలని తెలిసింది. సెలవుపై రాజారావు వెళ్లి 13 రోజులుగా ఎవ్వరినీ ఇన్‌చార్జ్‌గా ప్రభుత్వం నియమించలేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న 'జగనన్నకు చెబుదాం' (స్పందన) కార్యక్రమానికి జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్యాలయం నుంచి ఎవ్వరూ హాజరు కాలేదు. అనకాపల్లి జిల్లా కేంద్రం, 24 మండలాలు 700కు పైగా దేవాలయాలు కల్గి ఉన్న అనకాపల్లి జిల్లాకు పూర్తి స్థాయి సమర్థవంతమైన దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారిని నియమించాలని, ఏడాదిలో ఏడుగురు అధికారులను మార్చడం ఆక్షేపనీయమని తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని (నెం పీఏ/ఏపీ/కెవిఆర్/2022-23/176 తేది : 31-5-2023) కోరగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని లేఖ (మెమో నెం. ఆర్ఇవీ-01/ఇఎస్‌డిడబ్ల్యు/608/2023/ఇఎస్ డిటీ.1 తేది : 16-6-2023) ద్వారా తెలియజేసిన నేపథ్యంలో నూకాంబికా అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్‌ను జిల్లా అధికారిగా నియమిస్తూ మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది సమాచార హక్కు, వినియోగదారుల రక్షణ చట్టాల ఉద్యమకర్త కాంగ్రేసుల వెంకటరమణ మంగళవారం విలేఖర్లకు తెలిపారు.

ఏడాదిలో ఏడుగురు !

జిల్లాల పునర్వ్యవస్థ నేపథ్యంలో అనకాపల్లి జిల్లాగా ఏర్పాటయ్యాక 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి 12 నెలలు కాలంలో దేవాదాయ, ధర్మాదాయ, శాఖకు ఏడుగురు జిల్లా అధికారులు విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజులకే వారు బదిలీ చేయించుకోవడం లేదా రాజకీయంగా అధికారులను తప్పించడం జరుగుతుంది. దేవాదాయ, దర్మాదాయ శాఖ అనకాపల్లి జిల్లా అధికారిగా కె.శాంతి 54 రోజులు (తేది : 2-4-2022 నుంచి తేది : 25-5-2022), సీపాన రాజారావు 2 రోజులు (2022 మే 26, 27), పి.ఎస్.ఎన్.మూర్తి 4 రోజులు (తేది : 28-5-2022 నుంచి తేది : 1-6-2022), బండారు ప్రసాద్ 51 రోజులు (తేది : 1-6-2022 నుంచి 21-7-2022), కె.చంద్రశేఖర్ 99 రోజులు (తేది : 21-7-2022 నుంచి 27-10-2022), బి.ఎల్.నగేష్ 152 రోజులు (తేది : 21-7-2022 నుంచి 27-3-2023) బాధ్యతలు నిర్వహించగా ప్రస్తుతం సీపాన రాజారావు 28-3-2023 తేదీ ఈ నెల 14వరకు విధులు నిర్వహించారు. దేవాదాయ, దర్మాదాయ శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండదన్న ప్రచారంకు ఈ చర్యలు ఊతమిస్తున్నాయి. దీనికి రాజకీయ నాయకులు ఒత్తిళ్లు కూడా కారణమని తెలుస్తుంది. అందుకు నిదర్శనం దేవాదాయ, ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి (ఇన్‌చార్జ్)గా 28-3-2023 తేదీ నుంచి బాధ్యతలు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ ఇఎన్ శాస్త్రి తక్షణం తొలగించాలని, తాను విధులు నిర్వహించలేకపోతున్నానని లిఖితపూర్వకంగా మెమో పెట్టుకున్నా ఆయన్నే కొనసాగించడంలో ఆంతర్యం అనుమానాలకు తావిస్తుంది. గతేడాది మే నెలలో రాజారావును జిల్లా అధికారిగా ప్రభుత్వం నియమిస్తే విధులు నిర్వహించిన రెండు రోజులకు చేతులత్తేయడంతో ఆయన స్థానంలో మరొకరు నియామకం జరిగిన విషయం గమనార్హం.

కారణాలేమైనప్పటికీ అనకాపల్లి జిల్లా కేంద్రం, మంత్రి గుడివాడ అమర్నాథ్, లోక్‌సభ సభ్యురాలు బి.వి.సత్యవతి ప్రాతినిధ్యం వహిస్తున్న అనకాపల్లి జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖలో హిందూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ సంస్థల పరిపాలన, సదరు సంస్థల అదాయం, నిధుల సద్వినియోగం, దాతల ఉద్దేశ్యాలు అమలు చేయుట, ఆస్తుల రక్షణ,భక్తులకు సౌకర్యాల కల్పన తదితర సేవలు అందించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. జిల్లాలో దేవాదాయ, ధర్మాదాయ శాఖకు అనకాపల్లి, యలమంచిలి డివిజన్లలో ఇనస్పెక్టర్ కార్యాలయాలు, ఆరుగురు గ్రూపు దేవాలయాల ఇనస్పెక్టర్లున్నారు. కాగా జిల్లాలో 5,468.90 ఎకరాల భూములుండగా దీన్నిద్వారా ఏడాదికి రూ. కోటి ఆదాయం సమకూరుతుంది. ఇన్ని ప్రత్యేకతలున్న అనకాపల్లి జిల్లా పట్ల ప్రభుత్వం శ్రద్ధ కనపపరచాలని కాంగ్రేసుల వెంకటరమణ డిమాండ్ చేశారు.

వర్షాకాలంలో చేపలు, పెరుగు ఇంకా కొన్ని ఫుడ్స్ తినొద్దని ఎందుకంటారు?

దేశవ్యాప్తంగా వానలు మొదలయ్యాయి. వర్షాలతో పాటు రోగాలు కూడా క్యూ కట్టేస్తాయి. వానలు ఆలా పడగానే జలుబు, దగ్గు, జ్వరం లాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఇన్ని రోజులు ఎండలు దంచి కొట్టాయి. విపరీతమైన ఉష్ణోగ్రతలతో జనాలు తల్లడిల్లిపోయారు. ఇంట్లో నుంచి కాలు బయటపెట్టడానికి వణికిపోయారు.

ఇప్పుడు వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వానలతో ఒక్కసారిగా మార్పు వచ్చేసింది. ఈ వాతావరణ మార్పు వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. వానలు కురవడం మొదలు కాగానే కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని చెబుతుంటారు చాలా మంది. పెరుగు తినొద్దని, చేపలు జోలికి వెళ్లొద్దని ఇంకా కొన్ని ఆహార పదార్థాలు తినకూడదని అంటుంటారు.

1. వానలో తడిస్తే జలుబు చేస్తుంది: వర్షాకాలంలో జలుబు చేయడం సాధారణమే. అయితే వర్షంలో తడిసినంత మాత్రాన జలుబు చేయదు. ఎండల నుంచి ఒక్కసారిగా వర్షాలు పడటం వల్ల వాతావరణంలో మార్పులు వచ్చేస్తాయి. ఈ మార్పులకు శరీరం త్వరగా స్పందించలేదు. అలా అనారోగ్యానికి గురవుతారు. వేడిగా తేమతో కూడిన రోజుల నుంచి ఒక్కసారిగా చల్లని రోజులు వచ్చే సరికి శరీరం ప్రతిస్పందిస్తుంది. జలుబు చేస్తుంది. దీనికి వర్షంలో తడవడానికి సంబంధం లేదు. ఇక్కడ జాగ్రత్తగా ఉండాల్సింది చల్లని గాలితో.

2. వర్షాకాలంలో సీ ఫుడ్ తినకూడదు! వర్షాలు మొదలైతే సీ ఫుడ్ తినకూడదంటారు. అంటే చేపలు, పీతలు, రొయ్యలు లాంటి వాటికి దూరంగా ఉండాలని పెద్దలు చెబుతుంటారు. వర్షాకాలంలో చేపలు దొరకడం కష్టంగా ఉంటుంది. అందుకే వాటిని ఎక్కువ రోజులు నిల్వ చేస్తుంటారు. నిల్వ చేసే సమయంలో సరైన పరిశుభ్రత పాటించకపోవడం వల్ల అవి కాస్త సూక్ష్మక్రిములు చేరి చెడిపోతుంటాయి. వాటిని తింటే అనారోగ్య సమస్యలు వస్తాయి. అందుకే వర్షాకాలంలో చేపలు తినొద్దని అంటుంటారు.

3. వర్షాకాలంలో చికెన్ సూప్ తాగాలి! వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలు చికెన్ సూప్ తాగడం వల్ల ఒక్కసారిగా దూరమైపోవు. చికెన్ సూప్ లో అద్భుతమైన మ్యాజిక్ ఏం ఉందదు. జలుబుతో బాధపడుతుంటే ఏదైనా వేడిగా ఉండే సూప్ తాగాలని దాని వెనక ఉద్దేశం. వేడి సూప్ తాగితే జలుబు నుంచి త్వరగా కోలుకోవచ్చు. వేడి వేడిగా ఉండే సూప్ గొంతు నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వాపును తగ్గిస్తుంది, త్వరగా కోలుకునేలా చేస్తుంది. వర్షాకాలంలో చికెన్ సూపే తాగాల్సిన అవసరం ఏమీ లేదు. వేడిగా ఉండే ఏ సూప్ అయినా పర్లేదు.

4. వర్షాకాలంలో పెరుగు అస్సలే తినొద్దు! సాధారణంగా వర్షాకాలంలో వాతావరణం చల్లగా ఉంటుంది. ఒంట్లోని ఉష్ణోగ్రత తగ్గితే అనారోగ్య సమస్యలు వస్తాయి. అందుకే వానాకాలంలో చల్లని వస్తువులకు దూరంగా ఉండాలంటారు. పెరుగు తింటే చలువ చేస్తుందని తెలిసిందే. అందుకే వర్షాకాలంలో పెరుగు తినొద్దని చెబుతుంటారు. పెరుగు లో ప్రోబయోటిక్స్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇన్ఫెక్షన్ల సమయంలో కడుపుని శాంతపరచడంలో సహాయపడుతుంది. కాబట్టి, మంచి పెరుగు, ఇంట్లో తయారు చేసుకున్నది, ఫ్రిజ్ లో పెట్టని పెరుగును వర్షాకాలంలో కూడా తినవచ్చు.

5. వర్షాకాలంలో ఐస్‌క్రీం తింటే ఆరోగ్యం పాడవుతుంది! సీజన్ తో సంబంధం లేకుండా ఐస్‌క్రీం తినడాన్ని చాలా మంది ఇష్టపడతారు. అయితే వానలు పడుతున్న కాలంలో ఐస్ క్రీమ్ తినొద్దని పెద్దలు చెబుతుంటారు. ఐస్ క్రీమ్ తినడం వల్ల నిజంగా ఆరోగ్య సమస్యలేవీ రావు. నిజానికి ఐస్ క్రీమ్ లు సాధారణంగా పాశ్చరైజేషన్ ప్రక్రియలో ఉంటాయి. ఇది అనారోగ్యాన్ని కలిగించే బ్యాక్టీరియాను ఏర్పరచనివ్వదు. అయితే ఐస్ క్రీమ్ పూర్తిగా పరిశుభ్రమైన ప్రదేశాల్లో తయారు చేసేందేనని, కలుషితం కాలేదని నిర్ధారించుకుంటే.. వర్షాకాలంలోనూ ఐస్ క్రీమ్ ను లాగించేయవచ్చు.

బరువు తగ్గాలనుకుంటున్నారా? వీటి గురించి ఎవరు చెప్పినా నమ్మొద్దు, అవన్నీ అపోహలే!

మంచి ఆరోగ్యకరమైన బరువు మెయింటైన్ చేయాలని చాలా మందికి ఉంటుంది. కానీ వ్యాయామం చేయకపోవడం వల్ల, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల, జీవనశైలి అలవాట్ల వల్ల బరువు పెరిగి, పొట్ట ముందుకు తన్నుకువచ్చి చిన్నపాటి లావింగ్ బుద్ధల కనిపిస్తారు చాలా మంది. కొందరు ఎట్టిపరిస్థితుల్లో బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటారు. జిమ్‌కు వెళ్లడం, డైట్ పాటించడం లాంటివి చేస్తుంటారు. ఇలాంటి వారికి బరువు ఎలా తగ్గాలో అని చిట్కాలు ఇచ్చే వారు చాలా మందే ఉంటారు. అది చేయాలి, ఇది చేయాలి అంటుంటారు. అందులో కొన్ని నిజాలు ఉంటాయి, అలాగే చాలా వరకు అపోహలు ఉంటాయి.

బరువు తగ్గడానికి ఆకలిని చంపుకోవాలి! ఆకలిని చంపుకోవడం ఎప్పటికీ సరైనది కాదు. ఒక పూట, రెండు పూటలు ఆహారం తీసుకోకుండా ఉండొచ్చు. కానీ ఆ తర్వాత ఎక్కువగా తినేసే అవకాశం ఉంటుంది. కాబట్టి ఫైబర్ ఉన్న ఆహారాలు తినడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అలాగే ఒకేసారి ఎక్కువ మొత్తంలో తినకుండా చిన్న చిన్న భాగాలుగా తినడం అలవాటు చేసుకోవాలి. అలాగే తినేది ఏదైనా పోషకాహారమై ఉండేలా జాగ్రత్త పడాలి.

వ్యాయామం చేస్తున్నా కొబట్టి ఎంతైనా తినొచ్చు! కేలరీలు తీసుకోవడాన్ని తగ్గించాలి, అలాగే ఒంట్లో పేరుకుపోయిన కొవ్వును కరిగించాలి అప్పుడే బరువు తగ్గుతారు. చెమటోడ్చి వ్యాయామం చేసి కొవ్వు కరిగించిన తర్వాత ఇష్టమొచ్చినట్లుగా తింటే మళ్లీ కేలరీలు శరీరానికి అందుతాయి. దీని వల్ల బరువు తగ్గడం జరగదు. క్రమం తప్పని వ్యాయామం, తక్కువ మొత్తంలో కేలరీలు తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు.

పుష్కలంగా నీరు తాగితే బరువు తగ్గవచ్చు! నీరు తాగితే బరువు తగ్గలేరు. అయితే పుష్కలంగా నీరు తాగడం వల్ల బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. పాలు, కూల్‌డ్రింక్స్, పండ్ల రసాలలో కేలరీలు ఉంటాయి. నీటిలో కేలరీలు ఉండవు. వాటికి బదులు నీటిని తాగడం మంచిదే. అలాగే భోజనానికి కొద్దిగా ముందు ఒకటో రెండు గ్లాసుల నీరు తాగితే ఆహారం తక్కువ తీసుకునే అవకాశం ఉంటుంది.

ఆల్కహాల్ తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు! ఆల్కహాల్ లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. బీర్, వైన్, విస్కీ అన్నింటిలో కేలరీలు ఉంటాయి. ఎక్కువ మొత్తంలో ఆల్కహాల్ సేవించడం వల్ల శరీరంలో కేలరీలు పేరుకుపోతాయి. అందుకే బరువు తగ్గాలనుకుంటే ఆల్కహాల్ ను పూర్తిగా మానేయడం మంచిది. లేదంటే కనీసం నియంత్రణలో అయినా ఉంచుకోవాలి.

బరువు తగ్గడానికి ఫైబర్ పుష్కలంగా తినాలి! బరువు తగ్గడంలో ఫైబర్ ది కీలక పాత్ర. పండ్లు, కూరగాయలు, చిక్కుళ్లు, తృణధాన్యాలు మొదలైన వాటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అలాగే వాటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. డైటరీ ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. ఎక్కువ సేపు ఆకలి కాకుండా ఉంటుంది. అందుకే ఆహారం ఫైబర్ ఉండేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అతి ఎక్కడా పనికి రాదు. ఎక్కువ మొత్తంలో ఫైబర్ తీసుకుంటే జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అరగకపోవడం, మలబద్ధకం లాంటివి ఎదురవుతాయి. కాబట్టి పరిమితికి మించి ఏదీ తినకూడదు, తాగకూడదు.

ఉపవాసం ఉంటే బరువు తగ్గవచ్చు! ఉపవాసం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి చాలా బాగా ఉపయోగపడుతుంది. అయితే సగం రోజు, పూర్తి రోజు ఉపవాసం వరకు ఎలాంటి సమస్యా లేదు. అంతకుమించితే మాత్రం ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలసట, మైకం, వికారం, రక్తపోటు తగ్గడం లాంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఉపవాసం వల్ల బరువు తగ్గుతారు అనేది వాస్తవం కాదు.

ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడు ఈ తప్పులు చేయకండి...లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది

జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజి జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి.

చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్లీ ఆ తప్పులు చేయకండి.

తడి జుట్టు దువ్వడం: చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి.

బన్ ఆర్ పోనిటైల్ : చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది.

జుట్టు రుద్దడం: తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి.

హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం: ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు. జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి పిలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి.

తడి జుట్టుతో నిద్రపోకూడదు: చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు. అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది.

తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి: తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉండని నిర్ధారించుకోండి.

తడి జుట్టు మీద ఎప్పుడూ స్ట్రెయిట్‌నర్‌ని ఉపయోగించవద్దు: మీ జుట్టు ఇంకా తడిగా లేదా సెమీ ఎండిపోయినప్పుడు మీరు స్ట్రెయిట్‌నెర్‌లు మరియు కర్లర్‌లను ఎప్పుడూ ఉపయోగించకూడదు. మీరు హడావిడిగా ఉండవచ్చు కానీ పూర్తిగా ఆరిపోకముందే మీ జుట్టును స్టైలింగ్ చేయడం ద్వారా, మీరు నిజంగా మీ జుట్టును డ్యామేజ్ అయిన, డల్ లుక్ తో కనబడుతుంది.

ఆ సమస్యలన్నింటికీ వరం 'సొరకాయ రసం'.. రోజూ ఉదయాన్నే తాగితే అదిరిపోయే బెనిఫిట్స్

యూరిక్ యాసిడ్ సమస్య.. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ సమస్యగా మారింది. దీనికి ప్రధానంగా అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు.. పేలవమైన జీవనశైలి కారణమని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. యూరిక్ యాసిడ్ అనేది ఒక రకమైన శరీర వ్యర్థం.. ఇది కీళ్ల నొప్పులు, నడకలో సమస్యలు, పాదాలలో వాపు వంటి అనేక సమస్యలకు దారితీస్తుంది. అయితే ఆహారంలో కాస్త మార్పు చేస్తే ఈ సమస్యను అధిగమించవచ్చు. మీ రోజువారీ ఆహారంలో సొరకాయ రసాన్ని చేర్చుకోండి.. దీని ప్రభావం కొన్ని రోజుల్లో కనిపిస్తుందంటున్నారు.

యూరిక్ యాసిడ్ పేషెంట్లకు మేలు..

విటమిన్ బి, విటమిన్ సి, జరన్ వంటి అనేక పోషకాలు సొరకాయలో ఉంటాయి. ఈ కూరగాయ రసం తీసి తాగితే యూరిక్ యాసిడ్ నియంత్రణలో బాగా సహాయపడుతుంది. దీని కోసం, సొరకాయ పొట్టు తీసి, చిన్న ముక్కలుగా కట్ చేసి గ్రైండర్లో వేయాలి. ఈ తర్వాత వడగట్టి ఈ జ్యూస్‌లో కొంచెం నల్ల ఉప్పు కలిపి రోజూ ఉదయం తాగితే కీళ్ల నొప్పులు, ఎముకల వాపు నుంచి ఉపశమనం లభిస్తుంది.

సొరకాయ రసం ఇతర ప్రయోజనాలు: డయాబెటిస్: మధుమేహ వ్యాధిగ్రస్తులు యూరిక్ యాసిడ్‌ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని చాలా వరకు నియంత్రించడంలో సహాయపడుతుంది.

కొలెస్ట్రాలను తగ్గిస్తుంది: శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరిగినప్పుడు, అధిక రక్తపోటు, గుండెపోటు, కరోనరీ ఆర్టరీ వ్యాధి, ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్ వ్యాధి వచ్చే ప్రమాదం తలెత్తుతుంది. దీనిని నివారించడానికి, క్రమం తప్పకుండా సొరకాయ రసం తీసుకోవాలి.

బరువు తగ్గుతుంది: బరువు పెరగడం అనేది ప్రస్తుత కాలంలో పెద్ద సమస్యగా మారింది. ఆటువంటి పరిస్థితిలో సొరకాయ రసం మీ నడుము, పొట్ట కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. ఎందుకంటే ఈ కూరగాయలో లభించే కేలరీల పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది.

నెయ్యి అమృతం కన్నా ఎక్కువే.. కానీ, రోజుకు ఎన్ని చెంచాలు తినాలో తెలుసా..?

నెయ్యిలో ఎన్నో పోషకాలు, విటమిన్లు దాగున్నాయి. అందుకే, నెయ్యి తినడం వల్ల ఆరోగ్యానికి మేలే.. అందుకే ఆరోగ్య నిపుణుల నుంచి పోషకాహార నిపుణుల వరకు తరచుగా నెయ్యి తినమని సిఫార్సు చేస్తుంటారు. ఆహారంలో నెయ్యిని ఖచ్చితంగా చేర్చుకోవాలని సూచిస్తుంటారు. ఇందులో చాలా పోషకాలున్నాయి. ఇవి దేనిలోనూ కనిపించవు. ఇదంతా బాగానే ఉంది కానీ.. అసలు ఒక రోజులో ఎంత నెయ్యి తినాలి.. ఎన్ని చెంచాలు తినాలి..? అనే ప్రశ్న అందరికీ తలెత్తుతుంటుంది. ఏ విధమైన వ్యాధి లేని వ్యక్తి రోజూ 2-3 చెంచాల నెయ్యి తినొచ్చు.. వర్కవుట్‌లు చేస్తే నెయ్యి తింటే నష్టమేమీ ఉండదు. వాకింగ్ లేదా వ్యాయామం చేయకపోతేనే నష్టం.. నెయ్యి ఎక్కువగా తినడం వల్ల గుండె ధమనులలో సమస్యలు వస్తాయి. అలాగే ఫ్యాటీ యాసిడ్స్ ఉన్నవారు నెయ్యి తినకూడదు. ఎవరికైనా గుండె, పొట్ట, ఊపిరితిత్తులకు సంబంధించిన ఏదైనా జబ్బు ఉంటే వైద్యుని సంప్రదించిన తర్వాతనే నెయ్యి తినాలి.

నెయ్యి ప్రత్యేకత : రోగనిరోధక శక్తిని పెంచుతుంది: నెయ్యిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి పనిచేస్తాయి. ఏ సీజన్‌లోనైనా జలుబు, ఫ్లూ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. నెయ్యిలో విటమిన్లు ఎ, డి, ఇ, కె అలాగే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్నాయి. ఇవి ఇన్ఫ్లమేటరీ-అలెర్జీ సమస్యలను తగ్గిస్తాయి. దీనితో పాటు, ఇందులో లభించే పోషకాలు వివిధ రకాల వ్యాధులను వ్యతిరేకంగా మన రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: జీర్ణక్రియకు నెయ్యి ఉత్తమమైనదిగా పరిగణిస్తారు. ఎందుకంటే ఇది జీర్ణవ్యవస్థను ద్రవపదార్థం చేయడానికి, మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. నెయ్యి తినడం వల్ల జీర్ణవ్యవస్థలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. శరీరంలోని పోషకాలను పెంచుతుంది. ఇది వికారం, ఉబ్బరం, మలబద్ధకం వంటి అజీర్ణ లక్షణాల నుంచి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది.

జీర్ణక్రియను పెంచుతుంది: నెయ్యి తీసుకోవడం వల్ల మీ జీవక్రియ పెరుగుతుంది. శరీరంలోని చెడు కొవ్వును తొలగిస్తుంది. ఎందుకంటే నెయ్యిలో కొవ్వు ఆమ్లాలు (%విజఖీరూం%) ఉంటాయి. ఇవి శరీరం సులభంగా గ్రహించి శరీరానికి శక్తిని ఇస్తాయి. ఇంకా బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది.

నెయ్యి జ్ఞాపకశక్తిని పెంచుతుంది: నెయ్యి తింటే జ్ఞాపకశక్తి బలపడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు వంటి సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. అదనంగా, నెయ్యిలో ఒమేగా 3 వంటి ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు ఉన్నాయి. ఇవి మెరుగైన మానసిక ఆరోగ్యం, మెరుగైన మానసిక స్థితికి అనుసంధానంగా ఉంటాయి.

నెయ్యిలో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి: నెయ్యిలో %ూ, ణ, జ, ఖ%2 వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ ఎ, విటమిన్ డి ఎముకలను బలోపేతం చేస్తాయి. విటమిన్ ఇ కణాలను ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా రక్షిస్తుంది. విటమిన్ కె2 ఆరోగ్యకరమైన ఎముకలు, దంతాల కోసం మీ శరీరం అంతటా కాల్షియం రవాణా చేయడంలో సహాయపడుతుంది.

నెయ్యిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది: నెయ్యిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ మరియు ఐరన్ ఉన్నాయి, ఇవి ఏ సీజన్‌లోనైనా ఆరోగ్యకరమైన ఎముకలు, చర్మం మరియు జుట్టును నిర్వహించడానికి సహాయపడతాయి. ఇది రక్తహీనత వంటి వ్యాధులు నుండి కూడా మిమ్మల్ని రక్షిస్తుంది. అందుకే వాతావరణం ఏదైనా సరే రోజూ నెయ్యి తినాలి. నెయ్యి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆహార రుచిని కూడా పెంచుతుంది.

మధుమేహం తగ్గించేందుకు అద్భుతంగా ఉపయోగపడే పదార్థమిదే



ఆధునిక జీవనశైలి కారణంగా తలెత్తే వివిధ రకాల వ్యాధుల్లో ఒకటి డయాబెటిస్. అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ కూడా జీవనశైలి వ్యాధులే. డయాబెటిస్ నియంత్రణ పూర్తిగా మన చేతుల్లోనే ఉంది. నియంత్రణ ఎంత సులభమో..నిర్లక్ష్యం చేస్తే అంత ప్రమాదకరంగా మారుతుంది.

డయాబెటిస్ అనేది పూర్తిగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి ఆధారిత వ్యాధి. అందుకే మధుమేహం నియంత్రణకు మందులు వాడటంతో పాటు ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఎలాంటి ఆహారం తీసుకోకూడదనేది తెలుసుకోవాలి. ఏ రకాల తినాల్సిన ఆహార పదార్థాలు జాబితా తయారు చేసుకుని డైట్‌లో అవి మాత్రమే ఉండేట్టు చూసుకోవాలి. ముఖ్యంగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉన్నవి, కేలరీలు అధికంగా ఉన్నవి డైట్‌లో లేకుండా చూసుకోవాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు హెల్తీ ఫుడ్ తీసుకోవాలి. లేకపోతే బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరిగి ప్రమాదకరంగా మారవచ్చు.

డయాబెటిస్ సాకినవారికి అత్యంత కష్టమైంది డైట్ మాత్రమే. ఎందుకంటే తినే ప్రతి పదార్థం విషయంలో కేర్ తీసుకోవాలి. ఆకు కూరలు సదా ఆరోగ్యానికి మంచివి. అందుకే ప్రతిరోజూ డైట్‌లో ఆకు కూరలు ఉండేట్టు చూసుకుంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. మరీ ముఖ్యంగా క్యాబేజ్ ఎక్కువగా తినడం మంచిది. ఎందుకంటే ఇందులో శరీరానికి కావల్సిన విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, ఫైటో న్యూట్రియంట్లు , యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనం కల్గిస్తాయి. క్యాబేజ్‌లో ఉండే కొన్ని ప్రత్యేక గుణాలతో ఇన్సులిన్ స్థాయి పెరుగుతుంది.

క్యాబేజ్ తరచూ తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి సీజనల్ వ్యాధులు దూరమౌతాయి. ముఖ్యంగా జలుబు, జ్వరం, దగ్గు వంటివి తగ్గుతాయి. ఇక అధిక బరువుని తగ్గించేందుకు లేదా బరువు నియంత్రణలో ఉంచేందుకు క్యాబేజ్ బెస్ట్ ఫుడ్‌గా చెప్పవచ్చు. ఎందుకంటే ఇందులో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పొట్ట, నడుము చుట్టూ కొవ్వు పేరుకోదు. క్యాబేజీలో ఫైబర్‌తో పాటు ఆంథోసైనిన్, పోలీ ఫెనోల్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఎప్పుడైతే జీర్ణ సంబంధిత సమస్యలుండవో మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటివి దూరమౌతాయి.

దీంతోపాటు రోజూ కనీసం 30-40 నిమిషాలు వ్యాయామం లేదా వాకింగ్ తప్పనిసరి. దీనివల్ల అధికంగా ఉండే కేలరీలు కరిగి శరీరం మెటబోలిజం వేగవంతమౌతుంది. ఫలితంగా బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి.

విద్యార్థులకు విజ్ఞానం

1. పొగాకును పూర్తిగా నిషేధించిన ప్రపంచంలో మొదటి దేశం ఏది?- భూటాన్
2. 'గోదాన్' ఎవరి కూర్పు?- మున్షీ ప్రేమ్‌చంద్
3. మేఘదూత్ యొక్క కూర్పు ఎవరు? - కాళిదాస్
4. ఏ పుస్తకం 15 భారతీయ మరియు 40 విదేశీ భాషల్లోకి అనువదించబడింది?- పంచతంత్రం
5. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో బ్రిటన్ ప్రధాన మంత్రి ఎవరు? - క్లెమెంట్ అట్లీ
6. తామర శరీరంలోని ఏ భాగాన్ని ప్రభావితం చేస్తుంది? - చర్మం
7. 'స్కౌట్స్ అండ్ గైడ్స్' సంస్థను ఎవరు స్థాపించారు?- రాబర్ట్ బాడెన్ పావెల్
8. ప్రపంచంలోని అతిపెద్ద సముద్రం ఏది? - పసిఫిక్ మహాసముద్రం
9. "పెనాల్టీ కిక్" అనే పదాన్ని ఏ క్రీడలో ఉపయోగిస్తారు? - ఫుట్‌బాల్
10. రంజ్ ట్రోఫీ ఏ క్రీడకు సంబంధించినది?- క్రికెట్
11. జ్ఞానపీఠ అవార్డు ఏ రంగానికి సంబంధించినది? - సాహిత్యం
12. భారతదేశ అత్యున్నత క్రీడా పురస్కారం ఏది?- మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డు
13. షేర్ షా సూరి సమాధి ఎక్కడ ఉంది?- ససారం
14. సంగీత సామ్రాట్ తాన్సేన్ ఎక్కడ జన్మించాడు? - గ్వాలియర్ (మధ్యప్రదేశ్)
15. మహాత్మా గాంధీ ఏ కాంగ్రెస్ సెషన్‌లో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు? - బెల్గాం (1924)
16. చికాగోలో జరిగిన ప్రపంచ మతాల సదస్సులో స్వామి వివేకానంద ఎప్పుడు ప్రసంగించారు? - 1893 క్రీ.శ.
17. సత్యశోధక్ సమాజ్ స్థాపకుడు ఎవరు?- జ్యోతిబా పూలే
18. యూరప్ రోగి అని ఎవరిని పిలుస్తారు?- టర్కీ
19. ప్రసిద్ధ పెయింటింగ్ 'మోనాలిసా'ను ఎవరు రూపొందించారు? - లియోనార్డో డా విన్సి
20. సహారా ఎడారి విస్తరణ ఎక్కడ ఉంది? - ఆఫ్రికా

సరుకు లోడింగ్‌లో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు

భారత దేశంలోని 13 ప్రధాన ఓడరేవుల్లో ఒకటైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఏకైక అతి పెద్ద ఓడరేవు విశాఖపట్నం ఓడరేవు. విశాఖపట్నం ఓడరేవుకు తనదైన ప్రాధాన్యత ఉంది. ఇది భారతదేశం యొక్క మూడవ అతి పెద్ద ప్రభుత్వ యాజమాన్య నౌకాశ్రయం. పరిణామంలో మరియు తూర్పు తీరంలో అతి పెద్ద ఓడరేవుగా ప్రసిద్ధి చెందింది.

ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ఓడరేవు సరుకు రవాణాలో అనేక రికార్డులను సృష్టిస్తూ తన రికార్డులను తిరగరాస్తూ తన ఖ్యాతిని చాటుకుంటుంది. ఇక తాజాగా విశాఖపట్నం ఓడరేవు లోడింగ్‌లో కూడా చరిత్రను సృష్టించింది. సరుకును లోడ్ చేయడంలో కూడా తన సత్తా చాటి విశాఖపట్నం ఓడరేవు రికార్డు నెలకొల్పింది.

నూతన సాంకేతికత సహాయంతో రెండు నెలల క్రితం నెలకొల్పిన రికార్డును తిరగరాస్తూ ఒక్కరోజులోనే 50 వేల 450 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని లోడ్ చేసి తన సత్తా చాటింది. ఎంపీ జ సి ఎల్ నర్మదా కార్గో నౌకలో ఆదివారం ఒక్క రోజే 50 వేల 450 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని లోడ్ చేశారు.

ఈ అతిపెద్ద లోడింగ్ ప్రక్రియ ద్వారా పోర్టు అధికారులు, సిబ్బంది తమ సత్తా చాటారు. ఈ సంవత్సరం మార్చి 26వ తేదీన అత్యధికంగా 44, 374 మెట్రిక్ టన్నుల లోడింగ్ రికార్డును నమోదు చేయగా, ప్రస్తుతం ఆ రికార్డులను అధిగమించి 50వేల మెట్రిక్ టన్నులకు పైగా ఇనుప ఖనిజాన్ని లోడ్ చేశారు. ఇక ఈ విషయాన్ని పోర్టు అధికారులు తాజాగా వెల్లడించారు.

ఇదిలా ఉండే గతంలో తన రికార్డును తానే తిరగరాసిన విశాఖ పోర్టు 2022- 23 సంవత్సరంలో 73.73 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసి దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచింది. విశాఖ పోర్టు తూర్పు తీరంలో సరుకు రవాణాలో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది.

ఎం.కోడూరులో రైతు భరోసా కేంద్రం ప్రారంభం, విత్తనాల పంపిణీ

మాడుగుల, (విశాఖ సమాచారమ్): మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో 21.80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి విత్తనాలను పంపిణీ చేసి, రైతు భరోసా కేంద్రం అవరణలో మొక్కలను నాటారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలనే ఆలోచనతోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని, రైతులకు రైతు భరోసా పథకం ద్వారా నగదు పంపిణీ చేస్తున్నామని వెల్లడి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లిథియం అయాన్ బ్యాటరీ ఆధ్యుడు గుడినెఫ్ కన్నుమూత

నేడు స్మార్ట్ ఫోన్ లేనిదే ఓ గంట కూడా గడవని పరిస్థితి. స్మార్ట్ ఫోన్ నుంచే నిజ జీవితంలో ఎన్నో ముఖ్యమైన పనులను చక్కబెట్టుకుంటున్నాం. మరి స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణలో కీలకమైన లిథియం అయాన్ బ్యాటరీకి ఆద్యుడు, నోబెల్ పురస్కార గ్రహీత జాన్ బీ గుడినెఫ్ తుది శ్వాస విడిచారు. నూరేళ్లు నిండిన ఆయన టెక్సాస్ లోని ఆస్టిన్‌లో మరణించినట్టు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.

నేడు స్మార్ట్ ఫోన్లనే కాదు, ల్యాప్ టాప్‌లు, టాబ్లెట్లు, ఎలక్ట్రిక్ వాహనాలకు లిథియం అయాన్ బ్యాటరీయే ఆధారంగా ఉండడం తెలిసిందే. 1980లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో పనిచేసే సమయంలో గుడినెఫ్ లిథియం కోబాల్ట్ ఆక్సైడ్ క్యాథోడ్ బ్యాటరీని అభివృద్ధి చేశారు. బ్రిటిష్ కెమిస్ట్ డాక్టర్ విట్టింగ్ హామ్ అభివృద్ధి చేసిన డిజైన్‌ను ఆయన మరింత మెరుగుపరిచారు. అధిక ఇంధన నిల్వ సామర్థ్యం, భద్రతను మెరుగుపరిచారు. లిథియం అయాన్ బ్యాటరీ ఆవిష్కరణలో ముఖ్యపాత్ర పోషించి నప్పటికీ తర్వాతి కాలంలో ఆయన రాయల్టీని పొందలేదు. బ్రిటిష్ ఆటోమిక్ ఎనర్జీ రీసెర్చ్ అసోసియేషన్ తో బ్యాటరీ పరిశోధనపై హక్కులకు సంబంధించి సంతకం పెట్టేశారు.

లిథియం అయాన్ బ్యాటరీ సామర్థ్యాలను గుర్తించిన స్విట్జర్లాండ్, జపాన్ శాస్త్రవేత్తలు వాటి పనితీరు పెంచడంపై దృష్టి పెట్టారు. లిథియంను గ్రాఫైట్ కార్బన్ లేయర్‌తో రూపొందించడం వల్ల వాటి పనితీరు మెరుగుపడుతుందని, సామర్థ్యం, భద్రత పెరుగుతుందని గుర్తించారు. చివరికి 1991లో సోనీ సంస్థ గుడినెఫ్ రూపొందించిన క్యాథోడ్, కార్బన్ అనోడ్ తో కలిపి ప్రపంచంలో తొలి భద్రమైన లిథియం అయాన్ రీచార్జబుల్ బ్యాటరీ రూపొందించింది. 2019లో 97 ఏళ్ల వయసులో డాక్టర్ గుడినెఫ్ నోబెల్ పురస్కారం అందుకున్నారు. బ్యాటరీ టెక్నాలజీ అభివృద్ధిలో మరో ఇద్దరు శాస్త్రవేత్తలతో కలసి ఈ పురస్కారానికి నోచుకున్నారు.

పీవోకే భారత్‌లో కలుస్తానంటోంది : రాజ్ నాథ్ సంచలనం

తరచూ అంతర్జాతీయ వేదికల మీద కశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ తొండి వాదనను వినిపించే పాకిస్తాన్‌పై ఈజాగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జమ్మూ పర్యటిలో జరిగిన భద్రతా సదస్సుకు హాజరైన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని ఆ విషయాన్ని పాక్ మర్చిపోకూడదన్న రాజ్ నాథ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో కలపాలని అక్కడి ప్రజలు బలంగా కోరుకుంటున్నట్టు చెప్పారు.

కశ్మీర్ నుంచి ప్రపంచ దృష్టిని భారత్ మళ్లిస్తోందని పాకిస్తాన్ అంటోందని ఆ విషయం నిజమని తాను కూడా అంగీక రిస్తానని పేర్కొన్నారు రాజ్‌నాథ్. పాక్‌కు తానో విషయాన్ని స్పష్టం చేయాలని చెప్పిన రాజ్ నాథ్ "కశ్మీర్‌ను పట్టుకొని వేలాడటం ద్వారా ఎలాంటి ఫలితం ఉండదనీ, ముందు మీ ఇంటిని చక్కదిద్దుకోండి అని అన్నారు.

భారత్‌లో ఉన్న కశ్మీరీలు శాంతితో జీవనాన్ని సాగించటాన్ని పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ప్రజలు గమనిస్తున్నారు. అక్కడ వారిపై అణచివేత కొనసాగు తోంది. కబ్జా చేసినంత మాత్రాన పీవోకే పాకిస్తాన్ సొంతం కాబోదు. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో భాగం. ఈ విషయాన్ని ఒకసారి కాదు మూడు సార్లు భారత పార్లమెంట్ తీర్మానం చేసింది" అంటూ పాత విషయాల్ని గుర్తు చేశారు.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ప్రజలంతా తాము భారత్‌లో కలవాలని కోరుకుంటున్నట్టు పలుమార్లు టీవీల్లో చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. పీవోకేలోని ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాల్ని చూస్తుంటే భారత్‌లో కలిపేయాలని అక్కడ నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వస్తోందన్నారు. అక్కడి ప్రజలు తమను భారత్‌లో విలీనం చేయాలని కోరటం చిన్న విషయం ఏమీ కాదన్న రాజ్‌నాథ్ మాటలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి.

వైసిపి హయాంలో దౌర్జన్యాలు, దోపిడీలు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దౌర్జన్యాలు, దోపిడీలు అధికమయ్యాయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. మంగళవారం నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైనికులతో కలిసి సూర్యచంద్ర గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్‌కళ్యాణ్ ఆశయాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. గ్రామస్థులు పలు సమస్యలను జనసేన నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామంలో కొండపై ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో ఒక్క ఇల్లు కూడా కట్టని పరిస్థితి ఉందన్నారు. ఎస్సీ కాలనీ ఎటువంటి అభివఉద్ధికి నోచుకోలేదన్నారు. ఇంటింటికి కుళాయిలు పేరుతో రోడ్లను తవ్వేసి పదిలేశారు తప్పా నీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. శ్మశానాలు అడవులను తలపించే విధంగా ఉన్నాయన్నారు. వైసిపి నాయకులు అంగన్వాడీ పోస్టులను అడ్డగోలుగా అమ్మేసుకుంటున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీలకు కేటాయించిన ఎస్సీల భూములను స్థానిక వైసీపీ నాయకుడు అడ్డగోలుగా అన్యాయంగా దోపిడీ చేశారని ఎద్దేవా చేశారు. ఎస్సీల దగ్గర నుంచి తక్కువ ధరకు భూములు కొట్టేశారన్నారు. ఎస్సీ కాలనీలో దశాబ్దాల క్రితం నుంచి నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సీ ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, రేషన్ కార్డులు లేక పెన్షన్లు తీసివేయడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంచాయతీ నిధులను అడ్డగోలుగా దోపిడీ చేస్తూ కనీసం సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. డ్రైనేజి వ్యవస్థ అస్వవ్యస్థంగా ఉందన్నారు. ఒక వైసిపి నాయకుడి హయాంలో గ్రామంలో అక్రమ కలప వ్యాపారానికి అడ్డాగా మారిందన్నారు. సచివాలయ సిబ్బంది లంచాలకు మరిగి ప్రభుత్వ పథకాల కోసం వచ్చే వారి కాళ్లు అరిగేలా సచివాలయం చుట్టూ తిప్పుకుంటు న్నారన్నారు. కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేని దుస్థితిలో నాయకులు ఉన్నారన్నారు. అలాగే గ్రామంలో నాటు సారా ఏరులై పారుతుందన్నారు. వైసీపీ నాయకులు అడ్డగోలుగా గ్రావెల్‌ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారని గ్రామస్థులు పేర్కొంటు న్నారని తెలి పారు. వైసిపి నాయకులకు దమ్ముంటే గ్రామంలో సమస్యలను పరిష్కరిం చాలని సవాల్ విసిరారు. ఈ కార్య క్రమంలో జనసేన నాయకులు బంగారు నాయుడు, గుడివాడ సత్తిబాబు, నెల్లి మణికంఠ, చిటికెల హరినాథ్, చిటికెల రవి, మామిడి సూకరాజు, సుర్ల వేమేష్, చిటికెల నానాజి, అంకంరెడ్డి అమేష్ తదితర జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ అభిమాని మృతిపై అనుమానాలు - వెలుగులోకి సెల్ఫీ వీడియో

జూనియర్ ఎన్టీఆర్ అభిమాని శ్యామ్ మణికంఠ అనుమానాస్పద చావు కలకలం రేపుతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన శ్యామ్ ఈనెల 25న ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే మృతుడి ఒంటిపై తీవ్ర గాయాలు ఉండటంతో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. శ్యామ్ ఎడమ చేతిపై బ్లేడ్‌తో కోసిన గాయాలుండడంతో తమ కొడుకుది ఆత్మహత్య కాదు హత్యేనని ఆరోపించారు శ్యామ్ తండ్రి. ఇక మరోవైపు శ్యామ్ మృతికి వ్యాయం జరగాలని అటు తారక్ అభిమానుల తోపాటు మరికొందరు హీరో ఫ్యాన్సు సైతం డిమాండ్ చేస్తున్నారు. దీంతో ట్విట్టర్ లో 'WeWantJustice ForShyamNTR' హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవుతుంది. అయితే లేటెస్టగా శ్యామ్ మణికంఠ మరణానికి ముందు వీడియో రికార్డు బయటపడ్డం ఇప్పుడు సంచలనంగా మారింది. తను ఎవ్వరికీ పనికిరానివాడినని, తను జీవితం పై విరక్తి చెందానని, అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ వీడియో బయటకొచ్చింది. దీంతో హత్యా? ఆత్మహత్యా? అన్న అనుమానాలకు ఫుల్ స్టాప్ పడింది. ఇదే విషయంపై శ్యామ్ వీడియో విడుదలకు ముందు జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ఎలా చనిపోయాడో తెలియకపోవడం మనసును కలచివేస్తోందన్నారు. అధికారులు తక్షణమే దర్యాప్తు జరపాలన్నారు జూనియర్ ఎన్టీఆర్, చంద్రబాబు సైతం స్పందించారు. ట్విట్టర్‌లో స్పందించిన చంద్రబాబు

శ్యామ్ మృతి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ జరపాలన్నారు. తాజాగా వెలుగులోకి వచ్చిన శ్యామ్ వీడియోతో అతడిది ఆత్మహత్యేనని స్పష్టమైంది. పోస్టుమార్టం రిపోర్టు అనంతరం మరింత క్లారిటీ వస్తుందన్నారు డీఎస్పీ వెంకటరమణ.

కేసీఆర్ కుటుంబంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

భోపాల్‌లో బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశంలో విమర్శలు

భోపాల్: కేసీఆర్ కుటుంబంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కూతురికి మేలు చేయాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయండి. మీ కుటుంబం బాగుపడాలంటే బీజేపీకి ఓటేయాలన్నారు. కుటుంబ పార్టీలపై భోపాల్ సభలో మోదీ నిప్పులు చెరిగారు. భోపాల్‌లో బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశంలో ప్రధాని మోదీ ఈ విమర్శలు చేశారు. విపక్షాలన్నీ కలిసి రూ.10 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాయని అన్నారు. ఎన్నికలు జరగనున్న రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో "మేరా బూత్ సబ్సే శక్త" కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. భోపాల్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ ప్రభుత్వం 9 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, లక్షలాది మంది బిజెపి కార్యకర్తల కృషి ఇందులో భాగమైందని అన్నారు. భోపాల్‌లో బీజేపీ కార్యకర్తల సమావేశంలో విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధాని మోదీ. విపక్షాలకు ఓటేస్తే కుటుంబ పాలన వస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే గాంధీ కుటుంబానికి, ఎస్పీకి ఓటేస్తే ములాయం కుటుంబానికి , ఆర్జేడీకి ఓటేస్తే లాలూ కుటుంబానికి , బీఆర్ఎస్‌కు ఓటేస్తే కేసీఆర్ కుమార్తె బాగుపడుతుందన్నారు మోదీ. విపక్ష నాయకుడి పేరును ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ కామెంట్ చేయడం ఇదే మొదటి సారి.

భోపాల్‌లో జరిగిన ఓ సభలో ఆయన ప్రసంగిస్తూ కుటుంబ పాలన సాగుతోందని విమర్శించారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కేంద్ర ప్రభుత్వం కవితకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విపక్షాలు విమర్శిస్తున్న తరుణంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

రైతులకు విత్తనాలు పంపిణీ

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మండలం అమలాపురం గ్రామ సచివాలయ రైతు భరోసా కేంద్రంలో రైతులకు వరి విత్తనాలను ఎంపిపి సుర్ల రాజేశ్వరి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి ఎటువంటి సమాచారాన్ని అయినా రైతులు రైతు భరోసా కేంద్రం ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. రైతుల కోసం ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి శ్రీను, వ్యవసాయాధికారి రామారావు, ఆర్‌బికే సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

మణిపూర్ లో 'నో వర్క్ నో పే' ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం ఆదేశాలు

అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు విధులకు హాజరుకావడంలేదు. ఎప్పుడు ఎక్కడ ఎవరు దాడి చేస్తారోనన్నే భయంతో చాలామంది ఇంటికే పరిమితం అవుతున్నారు. రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా అందులో చాలామంది గైర్హాజరు అవుతున్నారని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

ఈ విషయంపై తాజాగా ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ దృష్టి సారించారు. అల్లర్లను నియంత్రించే పని పోలీసులు, భద్రతా బలగాలు చూసుకుంటాయని, ఉద్యోగులు మాత్రం యథావిధిగా తమ విధులకు హాజరుకావాలని చెప్పారు. గైర్హాజరవుతున్న ఉద్యోగులకు జీతంలో కోతలు తప్పవని, రాష్ట్రంలో 'నో వర్క్ నో పే' రూల్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. అల్లర్లు మొదలైనప్పటి నుంచి విధులకు హాజరు కాని వారి వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించాలని అన్ని శాఖల అధిపతులకు తాజాగా ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్ర జనాభాలో సుమారు 53 శాతం ఉన్న మైతీలను ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) జాబితాలో చేర్చడంతో మొదలైన అల్లర్లు రోజులు గడుస్తున్నా ఆగడంలేదు. మైతీలు, కుకీలు పరస్పర దాడులతో రాష్ట్రం రావణ కాష్ఠంలా రగులుతోంది. ఇప్పటి వరకు దాదాపు పందమందికి పైగా జనం చనిపోయారు. అస్తి నష్టం లెక్కలు ఇప్పట్లో తేలేలా లేవని అధికారులు చెబుతున్నారు. శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు మణిపూర్‌లో మోహరించిన భద్రతా బలగాలు అల్లరి మూకలపై కఠినంగా వ్యవహరిస్తున్నాయి. అల్లర్లను నియంత్రించేందుకు మణిపూర్ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ఆర్మీ ట్వీట్ చేసింది.

మాది చేతల ప్రభుత్వం : మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలు 90 శాతానికి పైగా నెరవేర్చి ప్రజల హృదయాల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గూడుకట్టుకుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి మండలంలో రేబాక గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్ధిదారులకు అందజేస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటికి పరిష్కార మార్గం చూపుతూ మంత్రి అమర్నాథ్ ముందుకుసాగారు. ఈ గ్రామంలో కాలువల నిర్మాణం చేపట్టాలని స్థానికులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ త్వరగా కాలువల నిర్మాణాన్ని చేపట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో కొంతమందికి సాంకేతిక పరమైన కారణాలు దృష్ట్యా ప్రభుత్వ పథకాలు అందలేదు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి అమర్నాథ్ జగనన్న సురక్ష యాప్‌లో వీరి వివరాలన్నీ అప్లోడ్ చేసి, వచ్చే నెల ఐదవ తేదీన జరిగే సదస్సుకు సిద్ధం చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఒకరిద్దరిని మంత్రి అమర్నాథ్ కలుసుకుని వారి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తానని అమర్నాథ్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతోందని, జగన్మోహన్ రెడ్డి ఏ లక్ష్యంతో అయితే నవరత్నాలను ప్రవేశపెట్టారో అవి శత శాతం అట్టడుగు ప్రజలకు కూడా అందే విధంగా చర్యలు

తీసుకుంటున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల నాటికి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు వందకు వందశాతం అమలు జరుగుతాయి అని అమర్నాథ్ చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరవుతుంటే ఏం చేయాలో తెలియక ప్రతిపక్షాలు బెంబేలెత్తిపోతున్నాయని అమర్నాథ్ అన్నారు. ప్రతిపక్షాలన్నీ ఏకమై జగన్మోహన్ రెడ్డి ఓడించాలని చూసినా, ప్రజలు తమ పక్షానే ఉన్నారు కనుక వారి కుట్రలన్నీ భగ్నం కాక తప్పదు అని ఆయన జోస్యం చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ జగన్నాథుడు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ జగన్నాథ స్వామి వారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక గూడ్స్ రోడ్డు వద్దనున్న ఇంద్రద్యుమ్న హాల్లో కొలువైన సుభద్ర బలభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామికి మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో ఉదయం సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు స్వామి వారు కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనకాపల్లి పట్టణం పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు జగన్నాథ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కీర్తి అదినారాయణ పర్యవేక్షిస్తున్నారు. ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టౌన్ సీఐ దాడి మోహన్‌రావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

79 వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అదీప్

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79వ వార్డు దేశపాత్రునిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు పాల్గొని ప్రజల సమస్యలపై అందిన వినతి పత్రాలు మరియు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు అనంతరం వాలంటీర్‌లను ఎమ్మెల్యే సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి నాయుడు, అంజి రెడ్డి, కర్రి వినోద్ కుమార్, డీవీ రమణ, వెంకట రావు, పెరడ అప్పారావు, వైసి ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, గొర్ల గోపి, భాస్కర్, రెబెకా నరేష్, తహసిల్దార్ రామారావు, సి ఐ ఈశ్వర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలేఖ, ఇతర అధికారులు డ్వాక్రా సి ఓ ఆదిలక్ష్మి, సచివాలయం సిబ్బంది , వాలంటీర్స్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం : పీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ హయాంలో నారా చంద్రబాబు నాయుడు దళితుల అభివృద్ధి కోసం 23 సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే వైకాపా రాగానే ఆ సంక్షేమ పథకాలను జగన్ మోహన్ రెడ్డి రద్దు చేశారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే వైకాపా తొలగించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని అన్నారు. దళితుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం అని అన్నారు. మంగళగిరిలో జరుగుతున్న దళితుల ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర ఎస్.సి. సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో బయలుదేరిన బస్సులను సోమవారం వారు రాత్రి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. చంద్రబాబు నాయుడు దళితులకు ఇన్నోవా కార్లు, కార్పోరేషన్ రుణాలు ఇస్తే జగన్ రెడ్డి వారిపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు .ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను జగన్ రెడ్డి పక్కదారి పట్టిస్తున్నారని అలా బతే దళిత వాడలు ఎలా అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు. 2024 ఎన్నికలలో వైకాపాకు, జగన్ మోహన్ రెడ్డికి దళితులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మళ్ళ సురేంద్ర, కొణతాల రత్న కుమారి, సూరి సతీశ్ కుమార్, ధనాల విష్ణు చౌదరి, అళ్ళ రామచంద్రా రావు, ఎంపీటీసీ తోటాడ బాలాజి, మాజీ ఎంపీటీసీ రేబాక ప్రసాద్, కాయల ప్రసన్న లక్ష్మి, ఎస్ సి సెల్ నాయకులు మోసా నూక రాజు, పరవాడ సురేష్, కొత్తపల్లి జయరాజు, బెళ్ళాన శ్రీనివాసరావు, సిమిట రామకృష్ణ, గొర్లి సుబ్బారావు, చూడే సూరప్పారావు, అంజ్ర రామకృష్ణ, పాలిమేర ఆనంద్, భాను చంద్ర, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

పవన్ ను పట్టించుకోవాలా? వదిలేస్తే పోలా?

వారాహి విజయాత్ర పేరుతో పవన్ కల్యాణ్ చేపట్టిన యాత్ర సాగుతోంది. ప్రతి రెండు రోజులకు ఒకసారి బహిరంగ సభను ఏర్పాటు చేయటం.. తాను లక్ష్యంగా చేసుకున్న వారిపై విరుచుకుపడటం లాంటివి ఒక వ్యూహంలో భాగంగా సాగుతున్నాయి. సాధారణంగా ఒక యాత్ర చేస్తున్నప్పుడు.. రోజువారీగా కొత్త అంశాల్ని ప్రస్తావిస్తూ వార్తల్లో ఉండటం కాస్త కష్టమే. అందుకే.. అలాంటి ఇబ్బందులు లేకుండా రోజు గ్యాప్ ఇవ్వటం ద్వారా.. తనపై విమర్శలతో విరుచుకుపడే వారిని వ్యాఖ్యాల్లి.. తన మాటలతో చోట చేసుకునే పరిణామాల్ని ఆధారంగా చేసుకొని పవన్ ప్రసంగాలు ఉంటున్నాయి.

దీనికి తోడు.. ఈ యాత్రకు ముందుగానే.. ఏ ప్రాంతంలో ఏం మాట్లాడాలి? ఎవరిని టార్గెట్ చేయాలి? లాంటి అంశాల మీద ప్రత్యేక కసరత్తు చేసినట్లుగా చెప్పాలి. పవన్ ప్రసంగాల్ని చూస్తే.. ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసే అంశాల్ని కూడాఒక క్రమపద్ధతిని పాటిస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఇంత వ్యూహాత్మకంగా వ్యవహరించే వేళలో.. అంతే లెక్కగా ఏపీ అధికారపక్షం వ్యవహరిస్తే బాగుంటుందన్న మాట వినిపిస్తోంది.

నిన్నటికి నిన్న మంత్రి బొత్స మాట్లాడుతూ.. పవన్ ను పాసింగ్ క్లౌడ్ గా అభివర్ణించారు. అలాంటి పరిస్థితి ఉన్నప్పుడు.. అసలు స్పందించకుండా ఉంటే సరిపోతుంది కదా? అన్నది ప్రశ్న. పవన్ నాలుగు మాటలు అంటే.. తాము ఎనిమిది మాటలు అనాలన్న పాత పద్ధతికి ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. పవన్ నాలుగు అంటే.. వైసీపీ నేతలు ఎనిమిది అంటే.. పవన్ పదహారు మాటలు అనటానికి అవకాశం తాము ఇస్తున్నామన్న విషయాన్ని మర్చిపోకూడదు.

అందుకు భిన్నంగా.. పవన్ మాట్లాడే మాటల్ని.. ఆయన భాషను యథాతథంగా వాడేయటం ద్వారా తప్పు చేసినట్లు అవుతుంది. వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి డెవలప్ మెంట్ లేదని.. సంక్షేమపథకాలు అమలు కావటం లేదని.. దళితుల పథకాల్ని తీసేసినట్లుగా చేస్తున్న అంశాల్లోని తప్పులు ఎత్తి చూపటం ద్వారా పవన్ కు కౌంటర్ ఇవ్వాల్సి ఉంటుంది.

కొన్ని సందర్భాల్లో ఒకట్రెండు పథకాల్ని పక్కకు పెట్టి.. వాటి కంటే మిన్నగా ఉంటే పథకాల్ని తీసుకురావటం ఏ ప్రభుత్వమైనా చేస్తుంది. ఆ విషయాల్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పటం ద్వారా.. పవన్ కు సరైన రీతిలో పంచ్ ఇచ్చినట్లు అవుతుందన్న విషయాన్ని గుర్తించాలి.

అంతే తప్పించి.. బట్టలు విప్పి దీసి కొడతా.. భీమ్లానాయక్ ట్రీట్ మెంట్ ఇస్తా లాంటి మాటలతో ప్రజల్ని ఆకర్షించటం.. రాజకీయ ప్రత్యర్థుల్ని రెచ్చగొట్టటం ద్వారా.. తనను మరిన్ని మాటలు అనేలా పవన్ కవ్విస్తున్నారని చెప్పాలి. అలాంటప్పుడు అయితే.. పట్టించుకోకుండా వదిలేయటం.. లేదంటే నిర్మాణాత్మకంగా ఎదురుదాడి చేయటం చేస్తే సరి. పవన్ ట్రాప్ లో పడకుండా ఉండాలంటే.. అతడి అదేపురాత వ్యాఖ్యలకు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది మర్చిపోకూడదు.

జగనన్న సురక్ష కార్యక్రమం

ముఖ్య అతిథిగా కోటన

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం గొర్లివానిపాలెం గ్రామపంచాయతీ సచివాలయం లో జగనన్న సురక్ష కార్యక్రమం పై సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్స్ గృహసారథులతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరియు పరవాడ నబ్బవరం మండలాల జగనన్న సురక్ష ఇంఛార్జి కోటాన రాము పాల్గొని దిశ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకనాయుడు, జెసి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు వైయస్సార్సిపి పరవాడ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు తదితరాలు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారి మార్గం

తక్షణమే మరమ్మత్తు చేపట్టండి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ఊటీ అరకు చూడటానికి అనేక పట్టణాల నుండి విదేశాలను కూడా అనేకమంది పర్యాటకులు వస్తూ పోతూ ఉంటారు. ఎంతో అందమైన అరకు వేలకి మంచి గుర్తింపు ఉంది అరకు లోయ చూడాలంటే చాలామంది ఎంతో ఉత్సాహాన్ని కనపరుస్తూ ఉంటారు అలాంటి ఆంధ్ర ఊటీలో రోడ్డు చూస్తే చెరువుగట్టు లాగా గుంతలతో నిండి ఉండడం చూడడానికే అందవికారంగా ఉండటం వల్ల ఎంతోమంది పర్యాటకులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అరకు వ్యాలీ లోని ప్రధాన పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వెళ్లే దారి చూస్తుంటే భయంకరంగా ఉంటుంది పెద్ద పెద్ద గుంటలతో నీరుతో నిండి ఉండి వాహనదారులకు మరియు అటు పాదచారులకు ఎంతో ఇబ్బంది కలుగుతుంది ఎన్నోసార్లు ఈ రోడ్డుపైన అనేకమంది ఎన్నో వార్తలు రాసిన ఏ అధికారి కూడా ఇంతవరకు పట్టించుకోలేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు ఇక వర్షాకాలం కావడంతో ఆ రోడ్డు పరిస్థితి ఇంకా దారుణంగా మారే అవకాశం ఉందని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఆ రోడ్డుకు మరమ్మత్తులు చేయిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

ఓబీసీలోకి సాండి కులస్తులు

ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిని కలిసిన ఉత్తరాంధ్ర బృందం

గాజువాక, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ఉన్న సాండి కులస్తులను ఓబీసీలో చేర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని నవ్యాంధ్ర సాండి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎన్. కోటేశ్వర చౌదరి తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిని ఉత్తరాంధ్ర బృందంతో కలిసిన అనంతరం ఆయన ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉత్తరాంధ్రలో అత్యధికంగా ఉండే సాండి కులస్తుల తరపున ఆమరావతిలోని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జస్టిస్ వి. శంకర్‌నారాయణని కలిసామని, ఇదివరకే తమను ఓబీసీలో చేర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసామన్నారని తెలిపారు. మంత్రి ధర్మాన సోదరుల సహకారంతో ఇదే విషయమై అటు నుంచి చీఫ్ సెక్రటరీ కార్యాలయానికి వెళ్ళి బీసీ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీని కలవగా సాండి కులస్తులను ఓబీసీలో చేర్చించేందుకు లేఖ అందిందనీ, సదరు లేఖను కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లు భరోసా ఇచ్చారని కోటేశ్వర చౌదరి వెల్లడించారు. అంతేకాకుండా సదరు లేఖలో ప్రస్తుత ఆర్థిక , విద్య, ప్రామాణిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని సాండి కులస్థులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పది పేజీల సిఫార్సు యొక్క నళులను తమకు అందించారని తెలిపారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఓబీసీ కుల రిజర్వేషన్ కోరుతూ సిఫార్సు చేసిన నాలుగు కులాల్లో మొదటి ప్రాధాన్యత సాండి కులానికే దక్కడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. దీనికి కారణమైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని కోటేశ్వర చౌదరి చెప్పారు. ఆయనతో పాటు హైకోర్టు గవర్నమెంట్ ప్లీడరు, వైసీపీ సీనియర్ నాయకులు, నవ్యాంధ్ర సాండికుల రాష్ట్ర సంక్షేమ సంఘం లీగల్ అడ్వైజర్ రత్నాల సారథి చౌదరి, బి. రవిచంద్ర, ఆర్.దేవరాజు, పి.తిరుపతి రావు, ఎమ్.కిషోర్ కుమార్, ఎమ్. మల్లికార్జున రావు, లాబాల విశ్వనాథ చౌదరి ప్రత్యేక కార్యదర్శిని కలిసిన వారిలో ఉన్నారు.

పరవాడ వైకాపా మండల పార్టీ సమావేశం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ దలయి పాలెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరవాడ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు అధ్యక్షతన పంచాయితీల వారీగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని పంచాయతీల వారిగా నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశిస్తూ దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వచ్చే నెల 8వ తారీఖు మధ్యహ్నం 3 గంటలకు పెందుర్తి కూడలిలో సుమారు 20వేల మందితో నిర్వహించబోయే భారీ బహిరంగ సభ కు ముఖ్య అతిథులు గా టి.టి.డి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర వాణిజ్య మరియు ఐ.టి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విచ్చేస్తున్నారు, అలాగే ప్రతి పంచాయతీ నుండి సుమారు 500 మంది వరకు జన సమీకరణ చేసి ఆ రోజు జరిగే బహిరంగసభకు హాజరై విజయవంతం చెయ్యవలిసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల నన్యాసిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల జే సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, గ్రేటర్ వార్డు ఇన్చార్జి అప్పికొండ మహాలక్ష్మి నాయుడు సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విజయగణపతికి పంచామృతాభిషేకాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో మంగళవారం ఉదయం విజయగణపతికి ప్రత్యేక పూజలు చేసారు. దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్షల ఆధ్వర్యంలో హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని విజయగణపతికి స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో ఎన్ఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, శ్రీనివాసరాజు, ఎన్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటిస్తాం

గాజువాక, (విశాఖ సమాచారమ్): స్టీల్ ప్లాంట్ కార్మికులకు నూతన వేతనాలు అమలు చేయడంలో స్టీల్ యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలతో ప్రతిస్తామని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు హెచ్చరించారు. నేడు ఉక్కునగరంలోని స్టీల్ సిఐటియు కార్యాలయంలో స్టీల్ సిఐటియు ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ నాడు సెయిల్‌తో జరిగిన వేతన ఒప్పందానికి స్థానిక స్టీల్ యాజమాన్యం సాకులు చూపుతూ వేతనాలు అమలు చేయకుండా కార్మికులను మనోవేదనకు గురిచేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చవలసిన బాధ్యత యాజమాన్యంపై ఉండగా, అలాగే కార్మికుల జీతభత్యాలు కర్మాగార లాభనష్టాలతో సంబంధం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కర్మాగారం పై జరుగుతున్న ప్రభుత్వ దాడికి వ్యతిరేకంగా ఇప్పటికే అనేక ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటించామని ఆయన గుర్తు చేశారు. అలాగే కార్మికుల

ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె. అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాల మేరకే ఉత్పత్తిని తగ్గించి నష్టాలు సృష్టిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. దానికి బాధ్యులుగా కార్మికులను బలి పశువులు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. యాజమాన్యం తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ కార్మిక సంఘాలతో స్టీల్ యాజమాన్యం జరిపిన సమావేశాలో అరచేతిలో వైకుంఠాన్ని చూపించే ప్రయత్నం మాత్రమే చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మిక సంఘాల తీవ్ర ఒత్తిడికి తలొగ్గి మరల ఈ ప్రతిపాదనను స్టీల్ మంత్రికి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు తప్ప ఎటువంటి చిత్తశుద్ధి లేదని ఆయన వివరించారు. కనుక ఈ పరిస్థితులను కార్మికులకు వివరించి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశానికి స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నగర సిఐటియు అధ్యక్షులు కెవిం క్రిష్ణవాస్, స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, కె గంగాధర్, పుల్లూరావు, యు వెంకటేశ్వర్లు, మరిడయ్య, కెవి సత్యనారాయణ, డి ఎస్ వి ఎస్ శ్రీనివాస్, సిహెచ్ వెంకట్రావు, డి సత్యనారాయణ, శశి రెడ్డి, రామచంద్రరావు, రమణమూర్తి, అరుణ్, పవన్, కె బాలశౌరి మరియు వివిధ విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆజ్ కా ఆధ్యాత్మిక సువిచార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వర్తమాన వాస్తవికతలో మనల్ని పాతుకుపోయేలా చేసే గుణం ఏమిటి? భగవాన్ ఈరోజు ఒక చిన్న కథ ద్వారా మనకు స్పష్టంగా గుర్తు చేస్తున్నారు.

తృప్తి, వినయం, నిస్పృహ - ఇవి మిమ్మల్ని సత్య మార్గంలో ఉంచుతాయి. ఒక వీధి వ్యాపారి తన తలపై ఒక బుట్ట నిండా ఖాళీ గాజు సీసాలు పెట్టుకున్నాడు, అతను బజార్‌కి వెళ్లాడు. పది రూపాయల లాభానికి లాటిని అమ్మాలని ఆశపడ్డాడు, పదిరోజుల్లో తన సంపాదన వంద రూపాయలకు చేరుతుందని లెక్కలు వేసుకున్నాడు. అది మూల ధనంగా, అతను మరింత లాభదాయకమైన ఒప్పందాలకు మారాలని ప్లాన్ చేసాడు, తద్వారా అతను కొన్ని నెలల్లో లక్ష రూపాయల కుప్పను సంపాదించి, సేవకుల రెజిమెంట్ చేత అందమైన తోటతో ఒక బంగ్లాను నిర్మించగలనని ఊహించాడు.

అక్కడ పచ్చదనంలో సోఫాలో మనవరాళ్లతో ఆడుకుంటూ కనిపించాడు. అతను ఆ మనోహరమైన దృశ్యంలో నిమగ్నమై ఉండగా, అకస్మాత్తుగా అతను తన మనవరాళ్లలో, సేవకులలో ఒకరి పిల్లలను చూశాడు. అతను ఈ అనాంచిత చొరబాటుకు కోపంగా ఉన్నాడు. తన ఫాంటసీని నిజమని నమ్మి, అతను అకస్మాత్తుగా పిల్లవాడిని పట్టుకునే వేగంగా కొట్టాడు, బాటిళ్ల బుట్ట రోడ్డుపై పడిపోయి, పది రూపాయలపైనా ఆశలన్నీ పోయాయి!

అది దురాశ యొక్క నస్సని ప్రాతిపదికన నిర్మించిన పగటి కలగా ముగిసింది.

జులై 1 నుంచి ప్రారంభంకానున్న ప్రపంచంలోనే అతిపెద్ద పట్టణ పరిశుభ్రత సర్వే

విజయవాడ, (పీడబీ): ప్రపంచంలోనే అతిపెద్ద పట్టణ పరిశుభ్రత సర్వేగా గుర్తింపు పొందిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 జూలై 1 నుంచి ప్రారంభం కానున్నది. 'నా నగరం నా గుర్తింపు' (మేరా షెహర్, మేరీ పెహచాన్) పేరిట స్వచ్ఛ సర్వేక్షణ్ అమలు జరుగుతుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ (ఎస్ ఎస్) 2023 నిర్వహణ కోసం కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్షేత్ర స్థాయిలో మదింపు ప్రారంభించింది. ఎస్ ఎస్ 2023 కింద దాదాపు 3,000 మంది మదింపు దారులు 2023 జూలై 1 నుంచి అధ్యయనం ప్రారంభిస్తారు. 4500కు పైగా నగరాల పనితీరును అధ్యయనం చేస్తారు. 46 సూచికలు ప్రమాణంగా తీసుకుని జరిగే అధ్యయనం ఒక నెలలో పూర్తవుతుంది అని భావిస్తున్నారు. 2022 మే 24వ తేదీన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ప్రారంభమయ్యింది. వ్యర్థాల నుంచి సంపద సృష్టించడం లక్ష్యంగా స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ప్రారంభమయింది. శాస్త్రీయ విధానంలో వ్యర్థాలను సేకరించి ప్రాసెసింగ్ చేసి నిర్వహణ కోసం కార్యక్రమం ప్రారంభమైంది.

పోటీ పర్యవేక్షణ సాధనంగా రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని 2016లో గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యింది. పరిశుభ్రత లక్ష్యంగా పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగు పరిచి నగరాలు స్థిరమైన పారిశుద్ధ్యం, వ్యర్థ పదార్థాల నిర్వహణ లక్ష్యాన్ని చేరుకునేలా ప్రత్యుహించడానికి కార్యక్రమం తొలుత రూపొందింది. పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగు పరిచి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించే విధంగా నగరాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వ స్ఫూర్తిని స్వచ్ఛ సర్వేక్షణ్ అందించింది. ఈ సంవత్సరం అధ్యయన కార్యక్రమంలో 10 కోట్ల మంది ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద వార్షిక పట్టణ పరిశుభ్రత సర్వేగా స్వచ్ఛ సర్వేక్షణ్ గుర్తింపు పొందింది. నాలుగు త్రైమాసికాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహిస్తారు. మొదటి మూడు త్రైమాసిక అధ్యయనాలు ఇప్పటికే విజయవంతంగా పూర్తయ్యాయి.

స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో మూడవ త్రైమాసికం ఈ సంవత్సరం ప్రవేశపెట్టారు. రాష్ట్రాలు / నగరాలు తమ కార్యకలాపాల సంసిద్ధత స్థాయి మెరుగు పరుచుకుని సర్వేలో పాల్గొనడానికి సిద్ధమయ్యాయి. గత రెండు నెలల్లో దేశవ్యాప్తంగా నెలకొన్న వడగాలుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛ సర్వేక్షణ్ నాల్గవ త్రైమాసికం అధ్యయనాన్ని 2023 జూలై 1 నుంచి చేపట్టాలని గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 నాల్గవ చివరి త్రైమాసిక అధ్యయన కార్యక్రమాన్ని కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి మనోజ్ జోషి ప్రారంభించారు. వర్చువల్ విధానంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మనోజ్ జోషి "గత 7 సంవత్సరాలుగా అమలు జరుగుతున్న స్వచ్ఛభారత్ మిషన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ ముఖ్య అంశంగా అమలు జరిగింది. ఈ సంవత్సరం కూడా కార్యక్రమం కొనసాగుతుంది. చిన్న, మధ్యస్థ పరిమాణ నగరాలకు సులభంగా, ఉపయోగకరంగా స్వచ్ఛ సర్వేక్షణ్ అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ పారిశుధ్యం మెరుగుదల కోసం నిర్వహణ సాధనంగా ఉపయోగపడుతుంది. సిబ్బంది కాకుండా యంత్రాలతో పారిశుధ్య నిర్వహణ జరిగేలా చూడాలి" అని అన్నారు. సఫాయి మిత్ర సురక్ష ప్రాముఖ్యతను మనోజ్ జోషి వివరించారు. వ్యర్థాల ప్రాసెసింగ్‌పై మాట్లాడుతూ మూలం వద్దే వేరుచేయాల్సిన అవసరం ఉందన్నారు. నగరాలను పారిశుద్ధ్యంలో మెరుగ్గా మార్చేందుకు సర్వేక్షణ్ నిరంతరం ప్రేరణ ఇస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ, శూన్య వ్యర్థ కార్యకమాల నిర్వహణ, దివ్యాంగులకు అనుకూలమైన మరుగుదొడ్లు, మెరుగైన ప్లాస్టిక్ వ్యర్థ నిర్వహణ, నగరం లోపల ఉండే వీధులను శుభ్రం చేయడం లాంటి 8 అంశాలకు సంబంధించిన ప్రమాణాలపై దృష్టి సారించి స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అమలు జరుగుతుంది. వీటికి ఇచ్చే మార్కులు ఈ సంవత్సరం పెరిగాయి. 'మ్యాన్‌హెల్స్'ను 'మెషిన్ హెల్స్'గా మార్చడం, సఫాయి మిత్ర సురక్షకు ప్రాధాన్యత లభిస్తుంది. ఈ అంశం కింద ఇచ్చే మార్కులు రెండింతలు పెరిగాయి. వేస్ట్ టు వండర్ పార్క్స్ అనే కొత్త సూచికను 2% వెయిటేజ్ తో ప్రవేశపెట్టారు. ప్రాథమికంగా 1 లక్ష కంటే ఎక్కువ జనాభా కలిగిన నగరాలకు కొత్త సూచికగాఎస్ ఎస్ 2023 లో స్వచ్ఛ తులిప్ తరగతిని ప్రారంభించారు. దీనితో పాటు బహిరంగ ప్రాంతాలను శుభ్రపరిచే జాబితాలో రెడ్ స్పాట్‌లు (వాణిజ్య/ నివాస ప్రాంతంలో ఉమ్మివేయడం) కూడా కొత్త సూచికగా అమలు జరుగుతాయి.ఆర్ ఆర్ ఆర్ ప్రోత్సాహం - ఆర్ ఆర్ ఆర్ కేంద్రాల పనితీరు పై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ సంవత్సరం నగరాల్లోని అన్ని వ్యర్థాల శుద్ధి సౌకర్యాల వివరణాత్మక సాంకేతిక అంచనా కోసం 40% వెయిటేజ్ ఇస్తారు.

నగర పరిశుభ్రతకు సంబంధించి ప్రజల నుంచి టెలిఫోన్ ద్వారా అభిప్రాయాలు సేకరించడంతో 2023 మే 24న స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ప్రారంభమయ్యింది. పరిశుభ్రమైన పరిసరాలు, శుభ్రంగా ఉన్న కాలువలు, స్వచ్ఛమైన మార్కెట్ ప్రాంతాలు మొదలైన అంశాల పట్ల ప్రజలు స్పష్టమైన అభిప్రాయం కలిగి ఉన్నారు అని గత 8 సంవత్సరాలుగా సాగిన అధ్యయనాలు వెల్లడించాయి. పారిశుద్ధ్య సర్వే లో సమర్థత, పారదర్శకతను తీసుకురావడానికి వివిధ మార్గాల ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తారు. vote for My City యాప్ , My City పోర్టల్, MyGov యాప్, స్వచ్ఛత యాప్ , QR కోడ్‌ల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలు 2023 జులై 1 నుంచి తెలియజేయవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు, నగర పాలక సంస్థలు ముఖ్యంగా ఈ సర్వేలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రజల సహకారంతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం సజావుగా సాగింది.

స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రక్రియలో సమస్యలు, అభిప్రాయ సేకరణ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధ్యయనం నిర్వహించే సంస్థ కొన్ని మార్గదర్శకాలు రూపొందించి అమలు చేస్తుంది. అధ్యయనం ప్రారంభించే ముందు అధ్యయనంలో పాల్గొనే సిబ్బందికి ప్రక్రియ, పరికరాల వినియోగంపై శిక్షణ అందిస్తారు. రెండు స్థాయిల నాణ్యత తనిఖీలు నిర్వహిస్తారు. మార్గదర్శకాలు అమలు జరిగేలా చూసేందుకు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. సర్వే సజావుగా జరిగేలా కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంది. టూల్‌కిట్, అసెస్‌మెంట్‌లకు సంబంధించిన అంశాలపై రాష్ట్రాలు / నగరాలు సంప్రదించేందుకు జాతీయ బృందం అందుబాటులో ఉంటుంది. అధ్యయన ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రిత్వ శాఖ ఒక ప్రధాన బృందాన్ని కూడా వివిధ నగరాలకు పంపుతుంది.

పట్టణ పరిస్థితిలో సమూల మార్పు తెచ్చి చెత్త రహిత నగరాలను అభివృద్ధి చేయడానికి స్వచ్ఛ సర్వేక్షణ్ అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడానికి నగరాలు/పట్టణాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ ఒక వరంగా పనిచేస్తుంది.

35 వార్డు లో అక్రమ అశీలు

వసూళ్ల దందా నిలుపేదల చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పూర్ణామార్కెట్ వద్ద చిల్లర వర్తకుల సభ జరిగింది. ఈ సభలో సిపిఎం జగదాంబ జోన్ కన్వీనర్ ఎం.సుబ్బారావు మాట్లాడుతూ 35 వార్డు సర్దార్ వల్లభాయి పటేల్ మార్కెట్ (పూర్ణామార్కెట్) లోపల, బయట అశీలు నేరుగా జివియంసి అధికారులు 20రూపాయల చొప్పున వసూలు చేసేవారు. అది వ్యాపారస్థులకు అనుకులంగా వుండేది. తరువాత దీన్ని బెందరుకి ఏలిచి అశీలు వసూళ్ళు అప్పజెప్పారు. దీనిపై గతంలో కూడా బెందరుదారులు అక్రమ అశీలు వసూలు చేస్తున్నారని జివియంసి కమీషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అప్పుడు జివియంసి వారే మళ్ళీ వసూలు చేయడం మొదలు పెట్టారు.

ఈ మధ్య కాలంలో జివియంసి అధికార్లు అశీలు వసూలు మానేసి మరల బెందర్స్ వేయడం జరిగింది. ఈ బెందరు వేసిన వారు లోపల, బయట అక్రమ అశీలు ప్రజలకు అందుబాటు లేని విధంగా వసూలు చేస్తున్నారు.

20 రూపాయలు ఉండే అశీలు 200రూపాయల పైన వసూలు చేస్తున్నారు. ఇది అన్యాయం. జివియంసి వారు ఈ బెందరులో ఎంత వసూళ్ళు చేయయాలని ప్రతిపాదన పెట్టరో మార్కెట్ వద్ద అశీలు రేట్లు బోర్డు పెట్టి దాని ప్రకారం బెందరు దారుడు వసూళ్ళు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రస్తుతం వున్న బెందరుదారులు వ్యాపారస్తులపై దౌర్జన్యం చేస్తూ, చిన్న చిన్న చిరువ్యాపారుల దగ్గర కూడా అదే రేట్లు వసూళ్ళు చేస్తున్నారు. కావున జివియంసి కమీషనర్ గారు వెంటనే స్పందించి అశీలు వసూలుపై తగు ఆదేశాలు ఇవ్వవలసినదిగా ప్రభుత్వంవారిని, జివియంసి వారికి విజ్ఞప్తి చేసుకుంటున్నారు అక్కడి వ్యాపారులు.

'పుష్ప'సినిమాను మించిన స్మగ్లింగ్ స్టైల్

కన్నంలో దాగిన కంత్రీగాళ్ల గుట్టురట్టు

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా అందరికీ తెలిసిందే. పుష్ప అనగానే ప్రతి ఒక్కరికీ టక్కున్న గుర్తుకు వచ్చేది స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ వేసిన స్టెప్పులు. ఈ స్టెప్పులు ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యాయి. కానీ అదే సినిమాలోని ఎర్రచందనం స్మగ్లింగ్ కోసం చేసిన రకరకాల సన్నివేశాలను ఆదర్శంగా తీసుకున్న కొంతమంది అవే సీన్స్ని కాపీ కొడుతూ గుట్టుగా మద్యం అమ్మకాలు సాగిస్తూ పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. పోలీసులు, అధికారుల కంటపడకుండా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో సాగుతున్న మద్యం అక్రమ వ్యాపారం గుట్టు రట్టు చేశారు సెబ్ పోలీసులు. మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు. మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎమ్మిగనూరు, మంత్రాలయం, మంచాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. పుష్ప సినిమాలో సన్నివేశాలను కాపీ కొట్టిన కొందరు అక్రమార్కులు తమ వ్యాపారం కోసం ఒక పెద్ద షెడ్డు మాదిరిగా ఏర్పాటు చేసుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఆ షెడ్డుకు ఒక చిన్న సొరంగం ఏర్పాటు చేసి అందులో లిక్కర్ దాచి గుట్టుగా అమ్ముకుంటున్నారు. మరొకరు బట్టల వ్యాపారం చేస్తునట్లుగా నమ్మించి బాక్స్‌ల్లో మద్యం తరలిస్తుండగా సెబ్ పోలీసులు ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. వీరి వద్ద నుండి 90 ML, కర్ణాటక మద్యం 1038 టెట్రా ప్యాకెట్లు సీజ్ చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. పట్టుపడ్డ మొత్తం మద్యం విలువ 55 వేల రూపాయలు ఉంటుందని సెబ్ సీఐ జయరాం నాయుడు తెలిపారు.

గిరిప్రదక్షిణకు ఏర్పాట్లు ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జూలై రెండవ తేది నాడు సింహాచలం గిరి ప్రదక్షిణ సందర్భంగా శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదర్శనకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా 48వ వార్డులో గల లాల్ బహదూర్ నగర్, శ్రీనివాస్ నగర్ ప్రాంతాలను కలుపుకొని ఉన్న రోడ్డులో అభివృద్ధి చేస్తున్న నూతన రోడ్డు పనులు, పారిశుద్ధ్య పనులు, చెట్టు కొమ్మలు తొలగింపు పనులలో 48వ వార్డు కార్పొరేటర్, జివిఎంసి భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మంగళవారం నాడు నేరుగా పాల్గొని అభివృద్ధి పనులలో భాగస్వామ్యం అయ్యి జివిఎంసి ఇచ్చిన నిధులు కలిసి గిరి ప్రదక్షిణ ప్రధాన రహదారిలో జివిఎంసి, హార్టికల్చర్ సిబ్బందితో చెట్టు కొమ్మల తొలగింపు చర్యలు చేపట్టి కొమ్మలను లారీలలో తరలించారు. ఈ సందర్భంగా 48వ వార్డు కార్పొరేటర్, జివిఎంసి భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి గిరి ప్రదర్శన జూలై 2వ తేదీన జరుగుతున్న తరుణంలో రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర

రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, వారికి మౌలిక వసతుల కల్పనలో భాగంగా జివిఎంసి నిధుల నుండి సుమారు రూ.448.43 లక్షల వ్యయంతో గిరి ప్రదర్శన రోడ్డును అభివృద్ధి పరిచేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందని, అలాగే భక్తులకు ఇబ్బంది లేకుండా తాగునీరు, విద్యుత్తు, పారిశుద్ధ్యం మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు లాంటివే ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున ఈ అభివృద్ధి పనులలో ఎటువంటి జాప్యం జరగకుండా పరిశీలించడం జరిగిందని, ప్రాంతాలకు అతీతంగా ప్రజా సేవ చేయాలనేదే లక్ష్యమని అప్పన్న స్వామి గిరి ప్రదక్షిణ ఉత్సవాన్ని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడానికి ప్రజా ప్రతినిధిగా ముందుకు వచ్చి పనులు పర్యవేక్షణ చేయడం జరిగిందని అన్నారు. గిరి ప్రదక్షిణ ప్రధాన రహదారిలో జివిఎంసి, హార్టికల్చర్ సిబ్బందితో నేరుగా పాల్గొని చెట్టు కొమ్మలు తొలగింపు చర్యలు చేపట్టి కొమ్మలను లారీలలో తరలింపు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఏడాది సుమారు 6 లక్షల మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొంటారని అంచనా వేయడం జరిగిందని, ఈ విశిష్టమైన యాత్రలో లక్షలాది మంది పాల్గొంటారని, భగవాన్ విష్ణువు మరియు లక్ష్మీదేవి కూడా కొండపై ఉన్న వరాహ లక్ష్మీ నరసింహ స్వామి రూపంలో ప్రహ్లాదుడికి దర్శనం ఇచ్చారని అన్నారు. గిరి ప్రదక్షిణ జరిగేలోపు ఈ అభివృద్ధి పనులలో నేరుగా పాల్గొనడం జరుగుతుందని స్వచ్ఛంద సంస్థలు ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా సేవలు అందించి నగర అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెల్లజుట్టు వార్ధక్యానికి సంకేతం కాదు

ఎందుకంటే 100కి 11 మంది మాత్రమే 60 దాట గలుగుతున్నారు. ఏడుగురు మాత్రమే 65 దాటి 70 చేరగలుగుతున్నారు.

మీరు ఆనందంగా ఉండడానికి పది చిట్కాలు

1. దప్పిక అనిపించినా లేకున్నా నీరు తాగుతూ ఉండాలి. రోజు కనీసం రెండు లీటర్ల నీళ్లు తాగాలి.

2. ఆడతారో, తిరుగుతారో, నాట్యం చేస్తారో మీ ఇష్టం కదులుతూ ఉండండి. లేకపోతే కీళ్లన్నీ బిగుసుకుపోతాయి.

3. బ్రతకడానికి తినండి తినటానికి బ్రతకకండి. పిండి పదార్థాలు బాగా తగ్గించి ప్రోటీన్లు ఎక్కువగా ఉన్న పోషకాహారం తినండి. ముఖ్యంగా రాత్రిపూట పిండి పదార్థాలు బాగా తగ్గించాలి.

4. పిల్లైనంత వరకు నడవండి లేదా సైక్లింగ్ చేయండి. 100 నుంచి 200 మీటర్ల దూరం వాహనం వాడకండి, నడవండి. ఆస్పత్రుల్లో ఉండే వాళ్ళు ఎలివేటర్ వాడొద్దు, రైల్వేస్టేషన్లలో ఎస్కలేటర్లు వాడొద్దు, వాహనాలు వాడొద్దు. మెట్లు ఎక్కండి రాంప్ పై నడవండి.

5. కోపం తగ్గించుకోండి. తక్కువ మాట్లాడండి. మీ నివాసప్రాంతంలో "కోప నిషేధ స్థలం" అని బోర్డు పెట్టండి. అది మీకు కోపం రాకుండా ఉంచుతుంది. మీ చుట్టూ ఉన్నవారికి కూడా గుర్తు చేస్తూ ఉంటుంది.

6. ధనంపై వ్యామోహం వదిలిపెట్టండి. జీవనానికి అవసరమైనంత వరకు మాత్రమే సంపాదించాలి. డబ్బు వెంట మీరు పరిగెత్తకండి డబ్బు మీ వెంట పరిగెత్తాలి .

7. మీరు కోరుకున్నది దక్కకపోతే బాధపడకండి. మిమ్ములను మీరు దూషించుకో వద్దు. దానిని మర్చిపోండి.

8 డబ్బు, తెలివి, సౌందర్యం, అధికారం, కులం, పదవి వంటివాటి వల్ల అహంకారం పెరుగుతుంది. వీటిని వదిలి పెట్టాలి. దీనికోసం, పై వాటిపై నియంత్రణ సాధించాలి. వినయంగా ప్రజలలో ప్రేమగా ఉండాలి. ఆనందంగా నవ్వుతూ గడపాలి అప్పుడే మీరు ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారు.

9. తెల్ల జుట్టు గురించి ఆందోళన వద్దు. కాళ్లు అనుమతించి నంతకాలం యాత్రలు చేయండి. ఆనందంగా ఉండండి. తెల్లజుట్టు వార్ధక్యానికి సంకేతం కాదు.

10. అందరితో స్నేహంగా కలిసి మెలిసి ఉండండి. ఒక్కొక్కప్పుడు చిన్నవారే మనకు ఎన్నో విషయాలు నేర్పిస్తారు. నేను పెద్దవాడిని అందరు నాకు నమస్కరించాలి, గౌరవించాలి అని ఆశించకండి. మీకు ఎదురుపడిన వారు ఎవరైనా సరే, వారిని కూడా ఆప్యాయంగా పలకరించండి.

లోపాలు లేకుండా భూముల రీ సర్వే: కలెక్టర్

పాడేరు: భూముల రీసర్వే ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావులేకుండా భూముల రీసర్వే చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో పాడేరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని తాహశీల్దార్లు, మండల సర్వేయర్లకు భూముల రీసర్వేపై వర్కుషాపు నిర్వహించారు. సర్వేలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. 9(2) నోటీసులు, 10(2) 11 (1) నోటీసులు జారీచేసి రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించాలన్నారు.

చురుగ్గా సాగుతున్న జగనన్న సురక్ష సర్వే

విజయనగరం: ప్రజా సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాటికి జిల్లాలో చేపట్టిన ఇంటింట సర్వే చురుగ్గా కొనసాగుతోంది. కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డెట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కొలు గుర్తింపు కార్డులు (సీసీఆర్సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులకు సంబంధించిన అంశాలపై వివరాలు సేకరించారు. అన్ని మండలాల పరిధిలో 11 రకాల సేవలకు సంబంధించి మంగళవారం నాటికి 6377 టోకెన్లు నమోదు అయినట్లు డి.ఎల్.డి.ఓ. నిర్మలా దేవి తెలిపారు.

వీటిలో 1359 సేవలకు సంబంధిన వినతులు కాగా గడువు లోగా 1311 వినతులను పరిష్కరించారు. 46 వినతులకు అప్రూవల్ చేయగా 2 వినతులు తిరస్కరించబడ్డాయి.

ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ పెళ్లి సలేహిన్

ఏపీలో వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన, టెక్నాలజీ వంటి కీలక అంశాలపై ముఖ్యమంత్రితో ఆయన క్యాంప్ కార్యాలయం లో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ పెళ్లి సలేహిన్ చర్చించారు. చర్చానంతరం సీఎం వైయస్ జగన్ పెళ్లి సలేహిన్‌ను సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు .

ఈ సమావేశంలో సీఎం స్పెషల్ సీఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఈరోజు గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్,అల్లుశంకర్ రావు, మాజీ కార్పరేటర్లు బాక్సర్ రాజు,కె.వెంగలరావు, కార్పరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,డైరెక్టర్ పైదిరమణ,ఐ. రవి కుమార్,పైది క్రిస్ట, సీనియర్ నాయకులు పెడదా రమణ కుమారి, కిరణ్ రాజు, నీలి రవి, హరి పట్నాయక్, కె.రమణరెడ్డి, బి.గోవింద్, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ చేస్తే కఠిన చర్యలు

విజయనగరం: ఆహార పదార్థాలను కల్తీ చేస్తే కఠిన చర్యలను తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి కారుమంచి వెంకట నాగేశ్వర్రావు హెచ్చరించారు. కల్తీ నిరోధానికి, తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. విజయనగరంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ తమకు ముఖ్యమన్నారు. టీ పొడి, నిత్యావసరాలు, వంటనూనె నుంచి పాలు వరకు వివిధ రకాల ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది, కల్తీ నిరోదానికి ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్, తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ బృందాలు విస్తృతంగా తనిఖీలను నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కల్గించే రంగులను కూడా ఆహార పదార్థాల్లో కలపడం నేరమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు రేషన్ షాపుల ద్వారా జొన్నలు, రాగులను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో జొన్నలను, ఉత్తరాంధ్ర ప్రాంతంలో రాగులను పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా రాగుల ఉత్పత్తిని, దిగుబడిని గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గిరిజనులు పండించే రాగులను, వారి పొలాలవద్దకే వెళ్లి కొనుగోలు చేస్తామని, మూడునాలుగు రోజుల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామని చెప్పారు.

రాష్ట్ర పౌర సరఫరాల శాఖను గాడిన పెట్టి, దానికి గౌరవాన్ని తెచ్చిపెట్టిన ఒక గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అని కొనియాడారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పౌర సరఫరాల శాఖను భ్రష్టు పట్టించారని విమర్శించారు. సుమారు రూ.20వేల కోట్లను చంద్ర బాబు నాయుడు ఈ శాఖనుంచి ప్రక్కదారి పట్టించారని ధ్వజమెత్తారు. దాదాపు రూ.4,900 కోట్లను పసుపు కుంకుమ కోసం ప్రక్కదారి పట్టించారన్నారు. అలాగే సుమారు రూ.13,500 కోట్ల రూపాయల అప్పు మిగిల్తే, తమ ప్రభుత్వ హయాంలో ఆ అప్పును తీర్చామని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల్లో సుమారు 17,94,000 మంది రైతులనుంచి, 2కోట్ల 65లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, తమ ప్రభుత్వ హయాంలో కేవలం నాలుగేళ్లలోనే 32,78,000 మంది రైతులనుంచి, 3కోట్ల, 10లక్షల, 72వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. వారి హయాంలో రైతులకు రూ.40,236 కోట్లు చెల్లించగా, తమ ప్రభుత్వం రూ.58,700 కోట్లను వెచ్చించి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. చంద్రబాబునాయుడు దళారీ వ్యవస్థను పెంచిపోషిస్తే, తాము ఆ వ్యవస్థను నిర్మూలించి, పూర్తి పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. గతంలో ముక్కుపోయిన బియ్యాన్ని సరఫరా చేస్తే, తమ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన సార్టెక్స్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాల్లో గోధుమ పిండిని పంపిణీ చేశామని, అది విజయవంతం కావడంతో, జులై 1 నుంచి రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో ఫోర్టిఫైడ్ గోధుమ పిండిని, కార్డుకు కిలో రూ.16 చొప్పున సరఫరా చేయనున్నామని ప్రకటించారు. రేషన్ డిపోలద్వారా పంపిణీ చేస్తున్న సరుకులన్నిటిని కలిపి ఒక కిట్ రూపంలో అందజేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారని మంత్రి వెల్లడించారు. ఎండియు వాహనదారులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎ.వి.బాలకృష్ణకు పి.హెచ్.డి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఏ.వి.బాలకృష్ణ గారి సిద్ధాంత వ్యాసం "బ్రాండ్ బిల్డింగ్ థ్రూ ఇంటర్నెట్: ఏ స్టడీ ఆఫ్ ఇండియన్ బ్యాంకింగ్ సెక్టార్ - పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ vis-a-vis ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్ ఇన్ ద సిటి ఆఫ్ హైదరాబాద్, ఇండియా" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో లభించినది. ఎ.వి.బాలకృష్ణ తన సిద్ధాంత వ్యాసాన్ని విజయనగరంలోని జెఎన్‌టియుజివి యూనివర్శిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విజయనగరం (యుసిఇవి) కామర్స్ & మేనేజ్‌మెంట్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఏ.శ్రీదేవి మరియు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ కో-ఆర్డినేటర్ (రీసెర్చ్) ప్రొ.వి.శ్రీకాంత్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8008767633,
7981904385

ఏపీలో కేజీఎఫ్

18లక్షల టన్నుల బంగారం నిక్షేపాలు!

ఆంధ్రప్రదేశ్‌లో 'కేజీఎఫ్' బయటపడింది. ఖనిజ నిక్షేపాల వెలికితీతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసిన సర్వేలో సెన్సేషనల్ విషయాలు బయటపడ్డాయి. ఏపీలో బంగారం తవ్వకాలు చేపట్టేందుకు ఎన్ఎండీసీ లిమిటెడ్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో దాదాపు 500 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో పెద్ద ఎత్తున బంగారం నిల్వలు ఉన్నట్లు గతంలోనే గుర్తించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాతో పాటు మరికొన్ని సంస్థలు ఏయే రాష్ట్రాల్లో ఎంతెత బంగారం నిల్వలు ఉన్నాయో సర్వే చేసి.. కేంద్ర ప్రభుత్వానికి సమాచారాన్ని అందించాయి. ఈ క్రమంలోనే చిత్తూరు జిల్లాలోని కుప్పం నమీపంలో ఉన్న గుడుపల్లె మండలంలో 'చిగురుగుంట-బిసనట్టం' బంగారు గనిలో ఏకంగా 18 లక్షల టన్నుల బంగారం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఒక్కో టన్ను ఖనిజం నుంచి దాదాపు 5 గ్రాములకు పైనే బంగారం లభిస్తుందని నిర్ధారించారు. ఇప్పుడు ఈ గనిలో ఎన్ఎండిసీ తవ్వకాలు మొదలు పెట్టనుంది. చిగురుగుంట- బిసనట్టం బంగారం గనిలో తవ్వకాలు నిర్వహించడానికి ఆసక్తితో ముందుకు వచ్చిన ఎన్ఎండీసీ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో ఎల్ఓఐపై సంతకాలు కూడా చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే మైనింగ్ లీజుపై డాక్యుమెంటేషన్, అలాగే ఇతర అనుమతులతో పాటు పర్యావరణ అనుమతిని కూడా సంపాదించాలని ప్రయత్నిస్తోంది. దీనికోసం ఇప్పటికే ఓ కన్సల్టెన్సీ సంస్థను ఎంపిక చేసినట్లు సమాచారం. అన్ని పనులు వచ్చే రెండేళ్లలో పూర్తి చేసి బంగారం గని తవ్వకాలు ప్రారంభించాలనేది ఎన్ఎండీసీ ఆలోచనగా తెలుస్తోంది.

అధికారంలోకి వస్తే తూర్పుకాపుల లెక్కలు తీస్తాం: పవన్ కల్యాణ్

భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తనకు బలమైన జ్ఞాపకాలను ఇచ్చిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుకాపుల సంక్షేమానికి బీజం ఇక్కడే పడిందని చెప్పారు. 'వారాహి యాత్ర' లో భాగంగా భీమవరంలో తూర్పుకాపు రాష్ట్రస్థాయి నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకునే కార్యక్రమమే జనవాణి అని చెప్పారు. తూర్పుకాపులు తమ సమస్యలు చెప్పినప్పుడు కుణ్ణంగా విన్నానని. వారి క్షోభను దగ్గరి నుంచి చూశానని అన్నారు. "వంశధార నిర్వాసితుల్లో ఎక్కువమంది తూర్పుకాపులే. వాళ్లు ఎక్కువగా వలసలు వెళ్తున్నారు. దేశంలో ఏ నిర్మాణం వెనుకైనా ఉత్తరాంధ్ర తూర్పు కాపులున్నారు. వారి జనాభాపై ఒక్కో ప్రభుత్వం ఒక్కో లెక్క చెబుతోంది. ఏ ప్రాతిపదికన లెక్కలు చెబుతున్నారో అర్థం కావడం లేదు. జనసేన వస్తే ముందుగా లెక్కలు తీస్తాం. తెలంగాణ సమాజంలోనూ తూర్పుకాపుల సంఖ్య ఎక్కువ. అందుకే సమాజానికి ఎంతో చేస్తున్న తూర్పు కాపులకు ఏదోఒకటి చేయాలని పరితపిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ అన్నారు.

ముఖేష్ అంబానీ దిమ్మతిరిగే ఆన్సర్

రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీకి తన సంస్థకు సంబంధించిన పెద్ద మీటింగ్‌లలో పాల్గొనే టైమే ఒక్కోసారి ఉండదు.

అంత బిజీగా ఉంటారు. లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యాధినేత అయిన ఆయన సోషల్ మీడియాలో తనకు సంబంధం లేని ఓ పోస్టుపై స్పందించడం ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనం రేపుతోంది.

పూజ అనే అమ్మాయి అడిగిన ప్రశ్నకు ముఖేష్ ఈ విధంగా సమాధానం ఇచ్చారు.

ఓ అందమైన యువతి తనకు సంవత్సరానికి రూ. 100 కోట్లు సంపాదించేవాడు భర్తగా రావాలని కోరుకుంది. తన కోరికను సామాజిక మాధ్యమాల ద్వారా నలుగురితో పంచుకుంది.

ఈ పోస్టును చూసి ముఖేష్ అంబానీ ఆ యువతికి దిమ్మతిరిగేలా ఆన్సర్ ఇచ్చాడు. ఈ ఆన్సర్ ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎంతోమంది యువతను ఆలోచించేలా చేస్తోంది.

ఆ యువతి ప్రశ్న-అందుకు ముఖేష్ అంబానీ ఆన్సర్ ఇలా ఉన్నాయి.

ఆ యువతి పెట్టిన పోస్టు టైటిల్:

నేను ధనవంతుడినే ఎందుకు పెళ్లి చేసుకోవాలి ?

నా వయస్సు 25 సంవత్సరాలు నా పేరు పూజ చౌహాన్. నేను చాలా అందంగా ఉంటాను. నాకు చాలా మంచి అభిరుచులు ఉన్నాయి.

నేను సంవత్సరానికి రూ. 100 కోట్లకు మించిన వేతనమున్న యువకుడిని వివాహం చేసుకోవాలని అనుకుంటున్నా. నాది అత్యాశ కాదు. ప్రస్తుతం యేడాదికి రూ.2 కోట్లు సంపాదిస్తున్న వారు కూడా మధ్య తరగతి వారే. నేను నా అభిప్రాయాన్ని నిజాయితీగా చెపుతున్నాను.

నేను డేటింగ్ చేసిన వారిలో రూ. 50 కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తున్న వారు మాత్రమే ఉన్నారు. అది నాకు సరిపోదు.

న్యూయార్క్ సిటీ గార్డెన్ పశ్చిమ ప్రాంతంలో ఓ నివాస గృహాన్ని కొనాలంటే, రూ. 50 కోట్ల ఆదాయం సరిపోదు. అందువల్ల నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా? వీటికి సమాధానం తెలిస్తే చెప్పండి.

పూజ ప్రశ్నలు:

1 ధనవంతులైన బ్రహ్మచారులు ఎక్కడ దొరుకుతారు ? (బార్లు, రెస్టారెంట్లు, జిమ్‌ల చిరునామాలను దయచేసి చెప్పండి)

2- ఏ వయసు వారిని నేను లక్ష్యంగా చేసుకోవాలి ?

3- ధనవంతుల భార్యలంతా యాపరేజ్ అందంతోనే ఉంటారెందుకు? నేను చూసిన వారిలో అందం తక్కువగా ఉన్న అమ్మాయులు చాలా మంది ధనవంతులను పెళ్లి చేసుకున్నారు. ఇందుకు రీజన్ ?

4- ఎవరినైనా చూస్తే, భార్యగా చేసుకోవాలని ఏ కారణాలతో అనిపిస్తుంది ? స్నేహితురాలిగా ఎవరిని ఉంచుకుంటారు? (నా టార్గెట్ మాత్రం పెళ్లి చేసుకోవడమే).

పూజా చౌహాన్ ప్రశ్నలకు ముఖేష్ అంబానీ ఆన్సర్

ప్రియమైన పూజా, నీ పోస్టును ఆసక్తిగా చదివాను. నీలాంటి ప్రశ్నలు వేసే అమ్మాయిలు ఈ సమాజంలో చాలా మంది ఉన్నారు.

నా వార్షికాదాయం రూ. 100 కోట్ల పైనే.

ఇది నీ రిక్వైర్‌మెంటుకు సరిపోతుంది. కాబట్టి నేను నీ ప్రశ్నకు సమాధానం ఇచ్చేందుకు నా సమయం వృథా చేసుకోవడం లేదు.

ఓ వ్యాపారవేత్తగా, నిన్ను వివాహం చేసుకోవడం అనేది నా రాంగ్ డెసిషన్ అవుతుంది.దీనికి సులువైన ఆన్సర్ నా వద్ద ఉంది.

నువ్వు అందాన్ని ఇచ్చి డబ్బు పొందాలని చూస్తున్నావు. అంటే 'ఏ' అనే వ్యక్తి తన అందాన్ని ఇస్తే, 'బీ' దాన్ని పొందేందుకు డబ్బు చెల్లించాలి.

ఇక్కడో ప్రధానమైన సమస్య ఏంటంటే, నీ అందం రోజురోజుకూ తరిగిపోతుంది.

నా ఆదాయం ఓ సరైన కారణం లేకుండా తగ్గదు. పైగా ప్రతియేటా నా ఆదాయం పెరుగుతూనే ఉంటుంది. నీ అందం సంవత్సరం గడిచే కొద్దీ తగ్గుతుంది.

ఇక ఫైనాన్షియల్‌గా చూస్తే నాది పెరిగే ఆస్తి, నీది తరిగే ఆస్తి. అది కూడా వేగంగా తగ్గిపోతుంది. గరిష్ఠంగా పదేళ్లు మాత్రమే నీ అందం నీతో ఉంటుంది. ఇదే వాల్ స్ట్రీట్ పరిభాషలో చెప్పాలంటే, ప్రతి ట్రేడింగ్‌కూ ఓ పొజిషన్ ఉంటుంది.

డేటింగ్ కూడా ఓ ట్రేడింగ్ పొజిషనే.

ట్రేడ్ విలువ పడిపోతుంటే, దాన్ని దీర్ఘకాలం దగ్గరే ఉంచుకోవడం మంచి ఆలోచన అనిపించుకోదు.

నిన్ను పెళ్లి చేసుకోవాలని ఎవరైనా కోరుకుంటే, అది మంచి ఆలోచన ఎంతమాత్రం కాదు. విలువ పడిపోతున్న ఆస్తిని అమ్మేయాలి లేదా వదిలించుకోవాలి.

ఎవరికైనా రూ. 100 కోట్ల ఆదాయం వస్తుందంటే, అతడేమీ తెలివి తక్కువ వాడు కాదు. అతను నీతో కేవలం డేటింగ్ మాత్రమే చేస్తాడు. నేను నీకిచ్చే సలహా ఏంటంటే, ధనవంతుడిని వివాహం చేసుకోవాలన్న ఆలోచన వదిలేసి ముందుగా రూ.100 కోట్లు ఎలా సంపాదించాలన్నది ఆలోచించు. అప్పుడు నీ కోరిక తీరేందుకు మరింత మంచి అవకాశం నిన్ను వెతుక్కుంటూ వస్తుంది. నా సమాధానం నీకు సహాయపడుతుందని ఆశిస్తున్నాను.

ముఖేష్ అంబానీ

పూజ ప్రశ్నలకు ముఖేష్ అంబానీ ఇచ్చిన సమాధానం దేశవ్యాప్తంగా ఎంతో మంది యువత ఆలోచనలకు చక్కని ఆన్సర్ అయ్యిందన్న ప్రశంసలు వస్తున్నాయి. ముఖ్యంగా కలల్లో విహరిస్తూ వాటిని సాధించేందుకు గమ్యం లేకుండా ఉన్న సోమరులకు ఇది చక్కని ఆన్సర్. ఫైనల్‌గా ముఖేష్ కలలు కనండి - వాటిని తీర్చుకునేందుకు కష్టపడండి అన్న లోకోక్తి స్టైల్లో సమాధానం ఇచ్చాడు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.